ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

THURSDAY 30TH APRIL 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 43 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 30 ఏప్రిల్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 43 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తిరుపతికి తగ్గిన విమాన ప్రయాణాలు

తిరుపతి,ఏప్రిల్29 విమాన ప్రయాణ ధరలు తిరుమల భక్తులపై పడింది. గల్ఫ్ యుద్ధంతో భారీగా పెరిగిన విమాన ధరల కారణంగా తిరుపతికి వచ్చే విమాన ప్రయాణికుల సంఖ్య భారీగా తగ్గింది. దీంతో ఈ ప్రభావం శ్రీవాణి టిక్కెట్లపైనా పడింది. తిరుపతి విమానాశ్రయంలో ఒకటిన్నర నెలలుగా శ్రీవాణి ట్రస్టు దాతలకు జారీ చేసే టికెట్లు మిగిలిపోతున్నాయి. రోజూ 40 శాతానికిపైనే టికెట్లు జారీ చేయకుండానే కౌంటర్‌ను మూసివేయాల్సి వస్తోంది. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం టీటీడీ రోజూ ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ ద్వారా 800, విమానాశ్రయంలో 200 చొప్పున శ్రీవాణి టికెట్లను జారీ చేస్తోంది. ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ ద్వారా ఉదయం తొమ్మిది గంటలకు విడుదల చేసే 800 టికెట్ల కోటా క్షణాల్లో పూర్తవుతుంటే విమానాశ్రయంలో జారీ చేసే 200 టికెట్లలో సగానికిపైగానే మిగిలిపోతున్నాయి.

# ముంపు వాటిల్లితే పరిహారానికి ప్రభుత్వం సిద్ధం

- తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి కార్యాచరణ
- 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రకు సమస్యరాదు
- అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- కిషన్‌రెడ్డితో మాట్లాడి మహారాష్ట్రను ఒప్పించాలి
- ఉత్తమ్‌ను ఆదేశించిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్ 29 తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణ కార్యాచరణ వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదని సిఎం అన్నారు. ఒకవేళ ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ బ్యారేజ్‌పై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుపై రూ.11 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సీఎం సూచించారు. ఇక్కడి నుంచి నీళ్లు తరలించడం సులవుగా ఉంటుందని అన్నారు. నీటి లభ్యత కూడా ఎక్కువేనని అన్నారు. అయితే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా నాలుగు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తెచ్చారని వివరించారు. ప్రతీ ప్రతిపాదనకు అయ్యే ఖర్చు, అనుకూల, ప్రతీ కూలతలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమీక్షా సమావేశంలో దీనిపై సమగ్రంగా చర్చించినట్లు వెల్లడించారు. అధికారులు సూచించిన ప్రతిపాదనలను సిఎం పరిశీలించారని అన్నారు. మెడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పునరుద్ధరణకు అవసరమైన పరీక్షలను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతీ 1.5 మీటర్ల దూరంలో ఎస్పీటీ టెస్ట్‌లు నిర్వహించాలి. ప్రతీ మూడు మీటర్ల దూరంలో పెర్మిబిలిటీ టెస్ట్‌లు జరపాలి. బోర్లు వేస్తున్న సమయంలో రాయి వచ్చినప్పటికీ రాయి లోపటికి 5 మీటర్లు లోతుగా బోర్లు వెయ్యాలి. బ్యారేజ్ ల పునరుద్ధరణ కోసం

➤ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

- మొత్తం 95.1 శాతం ఉత్తీర్ణత
- 96.26 శాతం ఉత్తీర్ణతతో ముందున్న బాలికలు
- ఫలితాల్లో ములుగు జిల్లా ఫస్ట్..హైదరాబాద్ లాస్ట్

హైదరాబాద్,ఏప్రిల్29 తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95.1 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 5 లక్షల 28 వేలకు పైగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత పొందారు. 5,731 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవగా.. 6 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు విద్యాశాఖ

➤ మిగతా 2వ పేజిలో..



# ప్రాణహితపై వెనక్కి తగ్గేది లేదు

- ప్రతిపాదనలు సిద్ధం చేశాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్ 29 ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. మంత్రి బుధవారం మీడియాతో మాట్లాడారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా నాలుగు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తెచ్చారని వివరించారు. ప్రతీ ప్రతిపాదనకు అయ్యే ఖర్చు, అనుకూల, ప్రతీ కూలతలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరగనున్న సమీక్షా సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. మెడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పునరుద్ధరణకు అవసరమైన పరీక్షలను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతీ 1.5 మీటర్ల దూరంలో ఎస్పీటీ టెస్ట్‌లు నిర్వహించాలి. ప్రతీ మూడు మీటర్ల దూరంలో పెర్మిబిలిటీ టెస్ట్‌లు జరపాలి. బోర్లు వేస్తున్న సమయంలో రాయి వచ్చినప్పటికీ రాయి లోపటికి 5 మీటర్లు లోతుగా బోర్లు వెయ్యాలి. బ్యారేజ్ ల పునరుద్ధరణ కోసం నియమించిన సమన్వయ కమిటీ

➤ మిగతా 2వ పేజిలో..



# సిఎం రేవంత్‌తో కొత్త డిజిపి ఆనంద్ భేటీ

- తనపై నమ్మకంతో డిజిపిగా నియమించినందుకు కృతజ్ఞతలు
- నేడు పదవీవిరమణ చేయనున్న ప్రస్తుత డిజిపి
- 1న బాధ్యతలు తీసుకోనున్న ఆనంద్

హైదరాబాద్,ఏప్రిల్ 29 తెలంగాణ నూతన డీజీపీగా నియమితులైన సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని

➤ మిగతా 2వ పేజిలో..

# దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌దే విజయం

- దేశంలో బిజెపి కులమతాల పిచ్చి రేపుతోంది
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



నిజామాబాద్,ఏప్రిల్ 29 కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ఉదయం నిజామాబాద్‌లో నూతన కాంగ్రెస్ కార్యాలయ భవనానికి మహేశ్ గౌడ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారని.. దేశం మొత్తం ఆయనవైపు చూస్తోందన్నారు. దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోందని మహేశ్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం

➤ మిగతా 2వ పేజిలో..

# మేము చేయని ప్రజా పోరాటం లేదు

- మంత్రి పదవి కావాలని ఎప్పుడూ అడగలేదు
- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్

➤ 2వ పేజిలో..

## తండ్రికి విలువ ఇవ్వని కవిత
# అమ్మ ఎలా అవుతుంది

- అన్నమీద కోపంతో తండ్రిని తిడితే ఎలా
- ఎంతయినా కెసిఆర్ ఉద్యమకారుడు కదా
- కెసిఆర్ లేకుంటే కవిత ఎక్కడ ఉండేవారు
- లిక్కర్ కేసులో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదు
- తనకు పదవి ఇస్తే మరింత బాగా పనిచేస్తా
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



యాదాద్రిభువనగిరి, ఏప్రిల్ 29 తండ్రికి విలువ ఇవ్వని మనిషి అమ్మ ఎలా అవుతుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కవితను ఉద్దేశించి ప్రశ్నించారు. తన అన్న మీద ఉన్న కోపాన్ని తండ్రి మీద చూపడం తప్పన్నారు. ఈ మేరకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు

➤ మిగతా 2వ పేజిలో..

# రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత లేదు

- కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్ 29 రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత ఏమాత్రం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పెట్రోల్ డీజిల్ కొరతపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. సోషల్

➤ మిగతా 2వ పేజిలో..

# రాష్ట్రంలో జోరుగా ధాన్యం కొనుగోళ్లు

- 90 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం
- మొత్తం 8,525 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్ 29 తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత వేగంగా, పారదర్శకంగా సాగుతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడించారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు

➤ మిగతా 2వ పేజిలో..

# మేము చేయని ప్రజా పోరాటం లేదు

- మంత్రి పదవి కావాలని ఎప్పడూ అడగలేదు
- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్



హైదరాబాద్,ఏప్రిల్29 రాష్ట్రంలో టీజేఎస్ పాల్గొనని ప్రజా పోరాటాలు లేవని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. టీజేఎస్ ఆవిర్భావ దినోత్సవంలో ఆ పార్టీ అధ్యక్షుడు కోదండరాం పాల్గొన్నారు. రాజకీయా వ్యూహాల్లో భాగంగానే కాంగ్రెస్‌కు మద్దతిచ్చాం. మంత్రులం, ఎమ్మెల్యేలం కావాలని మాకు లేదు. మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ చెప్పలేదు.. నేను అడగలేదు. అవసరమైనప్పుడు ప్రజలకు తోడుగా ఉన్నాం. మే 12న జరిగే ప్లీనరీలో కీలక నిర్ణయాలు తీసుకుంటాం అని అన్నారు. 'మేము ప్రభుత్వ పదవులు, నామినేటెడ్ పోస్టులు కావాలని అడుగుతున్నాం. ఈసారి మా పార్టీ నేతలకు నామినేటెడ్ పోస్టులు ఇస్తారని నమ్ముతున్నాం' అని అన్నారు. 'గత ప్రభుత్వంలో ఎవరినైనా కలవాలంటే భయపడే పరిస్థితి ఉండేది. ఇంట్లోనే ఫోన్ పెట్టి, జాగ్రత్తగా రమ్మని చెప్పేవాళ్లు. భయం అంటే ఏంటో గత ప్రభుత్వం చూపించింది' అని విమర్శించారు. అమరుల స్ఫూర్తి యాత్రకు కూడా పర్మిషన్ ఇవ్వలేదని కోదండరాం గుర్తు చేశారు. ప్రజల నుంచి దూరంగా ఉంటే ఏ పార్టీ అయినా బతకదని, అందుకే కేసీఆర్ ఇప్పుడు బయటకు వస్తున్నారని అన్నారు. 'మేం సరిగ్గానే ఉన్నాం. ప్రజలే మారాలని కేసీఆర్ ఆలోచిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. కుటుంబ లోపాలను కవిత బయటపెడుతున్నారని అన్నారు. పార్టీ అంటే కుటుంబమే అని కవిత చెప్పకుండానే చెబుతున్నట్లు ఉందని అన్నారు. ఓట్లు, సీట్లు కావాలంటే పార్టీని వేరేలా నడపాలని.. తాము మార్పు కోసమే పార్టీని నడుపుతున్నామని స్పష్టం చేశారు. అన్ని ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా

ఉండలేమని, ఈసారి కచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. ముందు నుంచే నియోజక వర్గాలను ఎంచుకుని పని చేస్తామన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉండాలని కోరుకుంటున్నట్లు కోదండరాం తెలిపారు.

# తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

➢ మొదటి పేజి తరువాయి

వెల్లడించింది. పదో తరగతి ఫలితాలను 8096958096 అనే మీ సేవా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ సేవా వాట్సాప్ నెంబర్‌కు విద్యార్థులు హాయ్ అని మెసేజ్ టైప్ చేయాలి. తర్వాత ఎస్ఎస్సి రిజల్ట్స్ అని టైప్ చేసి హాల్ టికెట్ నెంబర్‌ను ఎంటర్ చేస్తే ఫలితాలను చూడొచ్చు. ఇకపోతే సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత సాధించారు. తెలుగు మీడియం విద్యార్థుల్లో 89.14 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్లో 95.86 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 86.71 శాతం నమోదయ్యింది. ములుగు జిల్లాలో అత్యధికంగా 99.30 శాతం ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాద్ జిల్లాలో అత్యల్పంగా 89.23 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. గ్రేడ్స్ మాత్రమే కాకుండా స్జబెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు.

# ప్రాణహితపై వెనక్కి తగ్గేది లేదు

➢ మొదటి పేజి తరువాయి

బ్యారేజ్‌లను సందర్శించి టైంలైన్‌ను ఫిక్స్ చేసుకోవాలి. అచిఖఖా డైరెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉంటూ పునరుద్ధరణకు అవసరమైన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి. పునరుద్ధరణ కోసం జరుగుతున్న పురోగతి పనుల వివరాలను ఎప్పటికప్పుడు ఔఆఃూంకు సమగ్రంగా సమాచారం అందించాలి.' అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు.

# సిఎం రేవంత్‌తో కొత్త డిజిపి ఆనంద్ భేటీ

➢ మొదటి పేజి తరువాయి

కమాండ్ కంట్రోల్ సెంటర్ లో భేటీ అయ్యారు. రాష్ట్ర శాంతిభద్రతల పరిరక్షణలో తనపై నమ్మకం ఉంచి డీజీపీగా బాధ్యతలు అప్పగించినందుకు సీఎంకు ఈ సందర్భంగా సీవీ ఆనంద్ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణ, డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యం,పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసే అంశాలపై సీఎం ఈ సందర్భంగా పలు సూచనలు చేసినట్లు సమాచారం. గతంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉన్న సీవీ ఆనంద్, ఇప్పుడు రాష్ట్ర పోలీస్ బాస్ గా పగ్గాలు చేపట్టడంతో పోలీస్ శాఖలో సరికొత్త ఉత్సాహం కనిపిస్తోంది.సీఎం రేవంత్ రెడ్డి సీవీ ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలుపారు. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా విధులు నిర్వహించాలని సూచించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ (1991 బ్యాచ్)ను డీజీపీగా నియమిస్తూ సీఎస్ కే.రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత డీజీపీ బి.శివధర్‌రెడ్డి ఏప్రిల్30న పదవీవిరమణ పొందనున్నారు. ఈ క్రమంలోనే మే 1న సీవీ ఆనంద్ నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారుల్లో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్ ఐపీఎస్ అధికారి. ఇటీవలే యూపీఎస్సీ డీజీపీ పోస్టుకు అర్హులైన ఐపీఎస్‌ల జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పంపిన విషయం తెలిసిందే. అందులో సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యామిశ్రా పేర్లు ఉన్నాయి. అయితే ఈ ముగ్గురిలో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్ కావడంతో డీజీపీ హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్(-హెచ్ఓపీఎఫ్)గా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి డీజీపీలు నియమితులైన అందరూ తొలుత ఇంచార్జి డీజీపీగాలు బాధ్యతలు నిర్వహించగా.. సీవీఆనంద్ మాత్రం పూర్తిస్థాయి డీజీపీగా నియమితులు కావడం గమనార్హం. డీజీపీగా 2028 జూన్ వరకు సీవీ ఆనంద్ కొనసాగనున్నారు.

# అధికారం రావడం.. పోవడం రొటీన్ వ్యవహారం

➢ మొదటి పేజి తరువాయి

హైదరాబాద్,ఏప్రిల్ 29 అధికారం రావడం పోవడం రొటీన్‌గా జరిగే తంతు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. నాయకులు, ప్రభుత్వాలు మారుతుంటాయి. ప్రజల స్థితిగతులు మారుతున్నాయా లేదా అని ఆలోచించడం లేదని తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జాయినింగ్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. అధికారం తమకు కొత్తేం కాదని వెల్లడించారు. మొన్ననే తమ పార్టీ ఏర్పడి 25 ఏళ్లు పూర్తిచేసుకుందని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతోపాటు బీఆర్ఎస్ మాత్రమే నిలబడ్డాయని చెప్పారు. అధికారంలోకి రాకుంటే కొంపలు అంటుకుపోతాయి అనుకోవద్దని నేతలకు సూచించారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ చిలుకకు చెప్పినట్టు చెప్పారని.. తొందరపడకండి ఆగమై ఓటు వేయకండి అని కేసీఆర్ కల్వకుర్తిలో చెప్పిన మాటలను గుర్తు చేశారు. కేసీఆర్ రైతుబంధు ఇచ్చే సమయంలో ఆయన ఇంట్లో నుంచి ఇస్తున్నారా? అని ప్రశ్నించారు.. పెద్ద రైతులకు ఎందుకు ఇస్తున్నారు అంటూ అడిగారన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా రైతుబంధు మాత్రం కేసీఆర్ ఆపకుండా ఇచ్చేవారని తెలిపారు. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో చూడాలని ప్రజలకు సూచించారు. చాలా నియోజక వర్గాల్లో కేసీఆర్ గెలిస్తే చాలు ఈ ఎమ్మెల్యే మాకొద్దు అనుకుని తమ ఎమ్మెల్యేలను ఓడగొట్టారని కేటీఆర్ అన్నారు. అలా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టడం వల్లే కేసీఆర్ సీఎం కాలేకపోయారని తెలిపారు. తర్వాత మనకు చాలా షాక్‌లు తగిలాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఆ తర్వాత కేసీఆర్‌కి రెండోసారి ఫ్రాక్చర్ జరిగింది. మన పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారి వెళ్లిపోయారు. ఇక రేవంత్ రెడ్డి మీద నాకు గెట్టు పంచాయతీ లేదు. ఇంకా వేరే గొడవ ఏమీ లేదు. కానీ ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వాళ్లు జనాలను మోసం చేశారు. అన్న వస్త్రానికి పోతే ఉన్న వస్త్రం పోతుందని కేసీఆర్ చెప్పారు. కానీ మనం వినలేదు. ఎన్నికల ముందు కల్వకుర్తిలో సర్వే చేయించాం. మన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఓడిపోతాడని క్లియర్‌గా చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉన్నారు కాబట్టి అధికార మార్పిడి కావాలని చాలా మంది జనాలు భావించారని కేటీఆర్ వివరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టడం వల్లే కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ వెల్లడించారు.

# దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌దే విజయం

➢ మొదటి పేజి తరువాయి


ఖాయమన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. కేసీఆర్ పాలన తెలంగాణను 50 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని మహేశ్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మరో పార్టీ పోటీ లేదన్నారు. మంచి నమూనాతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గేది లేదని మహేశ్ కుమార్ స్పష్టం చేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభివృద్ధి చేసిందని.. ఏడాది కాలంలో 4 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత లేదు

➢ మొదటి పేజి తరువాయి

మీడియా ఇన్ ఫ్లూ యెన్సర్లు విషయం తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేయొద్దన్నారు. నేతలు, సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు గందరగోళంలో పడొద్దన్నారు. తొందరపడి పెట్రోల్,డీజిల్ ను ఇండ్లలో నిల్వ ఉంచుకోవద్దన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. రాష్ట్రంలో ప్రజల అవసరాలకు కావాల్సినంత స్టాక్ ఉందన్నారుకేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. తెలంగాణలో రోజుకు 6వేల 400 కిలో లీటర్ల పెట్రోల్ అవసరం ఉండగా.. ఈ రోజు 10వేల 300 కిల లీటర్ల పెట్రోల్ సప్లయ్ జరిగిందన్నారు. డీజిల్ 8వేల కిలో లీటర్ల అవసరం ఉండగా..19వేల 300 కిలో లీటర్ల సప్లయ్ చేశామన్నారు. అమెరికా , ఇరాన్ యుద్ధం కారణంగా పెట్రోల్ డీజిల్ దిగుమతిలో కొంత సమస్య ఏర్పడింది వాస్తవమే.. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో దేశంలోగానీ, రాష్ట్రంలో గానీ పెట్రోల్ డీజిల్ కొరత లేదన్నారు. 88 శాతం చమురు ఉత్పత్తులను ప్రపంచ దేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నాం..మనకు కావాల్సినంత స్టాక్ ఉందన్నారు కిషన్ రెడ్డి. ఒకవేళ స్టాక్ లేకపోతే పజలకు చెప్తాం.. కావాలనే ప్రతిపక్ష నేతల రేట్లు పెరుగుతాయనిప్రచారం చేస్తున్నారు వారిమాటల నమ్మొద్దన్నారు. రాహుల్ గాంధీ లాంటి ప్రతి పక్ష నేతలు రాజకీయ నేతలు చేస్తున్న పానిక్ కామెంట్లతో ప్రజలు గందరగోళానికి గురవతున్నారు. పెట్రోల్, డీజిల్ ను ఇండ్లలో స్టాక్ పెట్టుకుంటున్నారు.. అసలే ఎండాకాలం ఇది మంచిది కాదని కిషన్ రెడ్డి ప్రజలకు సూచించారు.

# ముంపు వాటిల్లితే పరిహారానికి ప్రభుత్వం సిద్ధం



నియమించిన సమన్వయ కమిటీ బ్యారేజ్‌లను సందర్శించి టైంలైన్‌ను ఫిక్స్ చేసుకోవాలి. డైరెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉంటూ పునరుద్ధరణకు అవసరమైన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి. పునరుద్ధరణ కోసం జరుగుతున్న పురోగతి పనుల వివరాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా సమాచారం అందించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఇరిగేషన్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమావేశం లో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు ఆ శాఖ అధికారులతో భేటీ అయ్యారు.

# తండ్రికి విలువ ఇవ్వని కవిత అమ్మ ఎలా అవుతుంది

➢ మొదటి పేజి తరువాయి

కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కవిత పార్టీ పెట్టడం.. అది కూడా టీఆర్ఎస్ పేరు మీదనే పార్టీ పెట్టడం హాస్యాస్పదమన్నారు. కూతురికి తండ్రి అంటే ప్రేమ ఉండాలని.. కానీ కవిత తన మొదటి సమావేశంలో తండ్రిని తిట్టి మర్యాద పోగొట్టుకున్నారని అన్నారు. ఉద్యమకారుడు కేసీఆర్‌ను తిట్టడం తనకు బాధేసిందని తెలిపారు. మద్యం కుంభకోణంలో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని.. కేసు పూర్తి కాలేదని ఎమ్మెల్యే తెలిపారు. డబ్బులు ఉన్నాయని పార్టీ పెట్టడమంటే పాన్ షాప్ పెట్టేంత సులువైందన్నారు. మంత్రి పదవిపై అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని... మాట నిలబెట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ విస్తరణ ఉండొచ్చని తెలిపారు. మంత్రి పదవి ఇస్తే మరింత కష్టపడి పనిచేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు, రాజకీయ చర్యలపై స్పందిస్తూ ఆయన పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కవిత పార్టీ ఏర్పాటు విషయాన్ని రాజగోపాల్ రెడ్డి 'బిగ్ జోక్'గా అభివర్ణించారు. అదే విధంగా టిఆర్ఎస్ పేరుతో పార్టీ పెట్టడం మరో జోక్ అని వ్యాఖ్యానించారు. కవితకు ఉన్న గుర్తింపు కేవలం ఒక ఉద్యమకారుడు బిడ్డగా మాత్రమేనని, ఆమె స్వతంత్ర రాజకీయ నాయకత్వం ఇంకా నిరూపించుకోలేదని అన్నారు. మొదటి సమావేశంలోనే తన తండ్రి అయిన కేసీఆర్‌ను విమర్శించడం సరైంది కాదని రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తండ్రిపై గౌరవం, ప్రేమ ఉండాలని, అలాంటి విలువలు లేకపోతే ఆమె వ్యక్తిత్వం ప్రశ్నార్థకమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. తండ్రికి విలువ ఇవ్వని మనిషి అమ్మ ఎలా అవుతుందిఅంటూ ఆయన తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే కవిత అన్నపై ఉన్న కోపాన్ని తండ్రిపై చూపడం సరికాదని అన్నారు. కుటుంబ సమస్యలను రాజకీయ వేదికపైకి తీసుకురావడం సరైన పద్ధతి కాదని ఆయన సూచించారు. కవితపై ఉన్న మద్యం కుంభకోణం ఆరోపణల విషయమై.. ఆమెకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని, నిర్దోషి అని తేలలేదని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం డబ్బులు ఉన్నాయనే కారణంతో పార్టీ పెట్టడం అంత సులువు కాదని, అది పాన్ షాప్ పెట్టినంత ఈజీ కాదని వ్యాఖ్యానించారు. తనంతట తాను పోటీ చేసినా కవితకు డిపాజిట్ కూడా రాదని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఇక తన రాజకీయ భవిష్యత్తుపై మాట్లాడుతూ, అధిష్టానం తనకు పెద్ద పదవి ఇస్తే ఆ బాధ్యతను న్యాయంగా నిర్వహిస్తానని తెలిపారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జోరుగా ధాన్యం కొనుగోళ్లు

➢ మొదటి పేజి తరువాయి

తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'ప్రభుత్వం ఈ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం 8,525 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, ఇప్పటికే 6,500కు పైగా కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఐకేపీ ఆధ్వర్యంలో 2,623, వివిధ సొసైటీల ద్వారా 3,278 కేంద్రాలు నడుస్తున్నాయి. సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు 6,500 లారీలను సిద్ధం చేశారు. ఇప్పటికే 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు చేరింది. ధాన్యం నిల్వ కోసం ముందస్తుగా 20 కోట్ల గన్నీ సంచులను సిద్ధంగా ఉంచారు. ఇప్పటివరకు రూ. 2,031 కోట్ల విలువైన 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. రైతులకు ఇప్పటికే రూ. 323 కోట్ల నగదును వారి ఖాతాల్లో జమ చేశారు. 3.46 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేయడం ద్వారా 64,779 మంది రైతులకు లబ్ది చేకూరింది. అలాగే, 30,220 మెట్రిక్ టన్నుల సెనగ కొనుగోలు పక్రియ పూర్తయ్యిందని అన్నారు. రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ యాసంగి సీజన్‌లో మొత్తం 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అందులో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించే లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలను నెలకొల్పింది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు నిర్వహించేందుకు నిరుటి కంటే ఈసారి కేంద్రాల సంఖ్యను పెంచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపాదించిన 8,525 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే 6,500కు పైగా కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఐకేపీ ఆధ్వర్యంలో 2,623 కేంద్రాలు, సొసైటీల ద్వారా 3,278 కేంద్రాలు, ఇతర సహకార సంస్థల ద్వారా 353 కేంద్రాలు పని చేస్తున్నాయి. అన్ని జిల్లాల్లో దాదాపు 43,000 మంది శిక్షణ పొందిన సిబ్బంది కొనుగోళ్లలో పాల్గొంటున్నారు. ఇప్పటివరకు మంగళవారం నాటికి సుమారు 8.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు పూర్తయింది. కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యంలో దొడ్డు, సన్న రకాలుగా విభజించి సేకరణ కొనసాగుతోంది. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 6,500 లారీలను అందుబాటులో ఉంచారు. ఇప్పటివరకు 7 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం మిల్లులకు తరలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఆటోమేటెడ్ డ్రైయర్లు, క్లీనర్లు, మాయిశ్చర్ మీటర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచారు. అదనంగా, సుమారు 20 కోట్ల గన్నీ సంచులు ముందుగానే నిల్వ ఉంచారు, తద్వారా కొనుగోళ్లు ఎక్కడా నిలిచిపోకుండా చర్యలు తీసుకున్నారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు రూ.2031 కోట్ల విలువైన ధాన్యం సేకరించగా.. ఇప్పటికే దాదాపు రూ.323 కోట్లు రైతులకు చెల్లించారు. వెంట వెంటనే చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ధాన్యంతో పాటు రాష్ట్రంలో ఇతర పంటల కొనుగోళ్లు కూడా కొనసాగు తున్నాయి. ఈసారి 43.20 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న దిగుబడి అంచనాలున్నాయి. ఇప్పటివరకు 3.46 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరిగాయి. దాదాపు రూ.830.69 కోట్ల విలువైన కొనుగోళ్లతో 64,779 మంది రైతులు లబ్ది పొందారు. 1.25 లక్షల మెట్రిక్ టన్నుల సెనగ పంట దిగుబడి ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇప్పటివరకు 30,220 మెట్రిక్ టన్నుల కొనుగోలు జరిగింది. దీనివల్ల 15,933 మంది రైతులు లబ్ది పొందారు. పొద్దుతిరుగుడు పంటకు 19,808 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేయగా, ఇప్పటివరకు 3,492 మెట్రిక్ టన్నుల కొనుగోలు పూర్తయింది. 2,512 మంది రైతుల నుంచి కొనుగోళ్లు జరిగాయి. అన్ని జిల్లాల్లో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు పారదర్శకంగా, వేగంగా కొనసాగుతున్నాయి. రైతులకు కనీస మద్దతు ధర అందించటంతో పాటు సౌకర్యవంతమైన సేవలు, తక్షణ చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం ఏర్పాట్లు చ

## అతిపెద్ద బ్రూయింగ్ కంపెనీ ప్రారంబించిన శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఏప్రిల్ 29 ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్రూయింగ్ కంపెనీ హైనెకెన్ హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్టిక్ట్ లో 'హైనెకెన్ బిజినెస్ సర్వీసెస్ ఇండియా' పేరిట ఏర్పాటయ్యింది. దాదాపు 76వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ను బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు.ఇది ఫైనాన్స్, డిజిటల్, టెక్నాలజీ, అనలిటిక్స్ రంగాల్లో గ్లోబల్ సర్వీసులను అందించే స్ట్రాటజిక్ సెంటర్ గా పని చేయనుంది. ప్రస్తుతం 300 మందికి పైగా నిపుణులకు కొత్తగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 1600కు చేరుకోనుంది.ప్రపంచ బ్రూయింగ్ రంగంలో 150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఒక దిగ్గజ సంస్థ హైనెకెన్. ప్రపంచవ్యాప్తంగా 190కి పైగా దేశాల్లో హైనెకెన్ ఉత్పత్తులు అమ్ముడవుతున్నాయి.

## పది'లో నవజ్యోతి పాఠశాల ప్రభంజనం




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -29(అక్షరం న్యూస్ )

పదో తరగతి ఫలితాల్లో నవజ్యోతి పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారుపాఠశాలకు చెందిన అమ్రీనా సుల్తానా అత్యధికంగా 5574 మార్కులు సాధించగా,బి. అశ్విత రెడ్డి 565,జి. ప్రసన్న 557,ఎం. నిక్షిత 556,బి రిత్విక 556,బి. సాయిప్రణీత్ 552మార్కులు సాధించారుఈ సందర్భంగా నవజ్యోతి పాఠశాల కరస్పాండెంట్ కె జె ప్రకాష్ మాట్లాడుతూ27మంది విద్యార్థిని విద్యార్థుల కు గాను 100శాతం ఉత్తీర్ణత సాధించారాని తెలిపారు 500పైగా 19మంది 400పైన 7గురు 350పైన ఒక్కరు మార్కులు సాధించినట్లు తెలిపారు విద్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయుల కృషి ఫలితాంగానే అద్భుత విజయం సాధించగలిగామన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను.అభినందించారు.ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించడానికి కారణం ఉత్తమ క్రమ శిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడా సులువుగా అర్థమయ్యేటట్లు పాఠాలు బోధించడమేనని తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఓదెల మండలం 99% పాస్




ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 29(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో 99% పాస్ అయ్యారు వివిధ పాఠశాలలు మొత్తం 229 కాగా 227 మంది విద్యార్థులు ఉత్తీర్ణిత సాధించారని ఎంఈఓ ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మండల్ టాపర్లుగా ఫస్ట్ ర్యాంకు మేఘన 600కు 583 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి సాధించారు. సెకండ్ ర్యాంక్ శ్రీవల్లి 600కు 579 కొత్తపల్లి పాఠశాల విద్యార్థి మూడో ర్యాంక్ కళ్యాణి 600కు 572 మార్కులు సాధించిన కనపర్తి పాఠశాల విద్యార్థిని అంతేకాకుండా మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో అత్యధికంగా విద్యార్థులు పాస్ కావడం చాలా ఆనందంగా కష్టపడి చదివి అన్ని విధాల ప్రోత్సహించి మంచి విద్యను అందించిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎంఈఓ ర్యాంకు సాధించిన విద్యార్థులకు అభినందించిన ఎంఈఓ

## పదో తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల అమ్మాయి ప్రభంజనం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -29(అక్షరం న్యూస్ )

పదవ తరగతి ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని ముస్తాబాద్ మండలం నామపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన బూస ప్రణవి 576 /600 మార్కులు సాధించి ముస్తాబాద్ ప్రభుత్వ పాఠశాల ల మండల టాపర్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు అభినందనలు తెలిపారు. నా సక్సెస్ కి ప్రధాన కారణం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అని ఆ అమ్మాయి వెల్లడించింది. అమ్మాయి తో పాటు నామపూర్ ఆదర్శ పాఠశాల కు చెందిన సాయి త్రిలోక్ 572 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడు అవునూర్ జిల్లా పరిషత్ పాఠశాల కు చెందిన జి. స్నేహిత, 571,గురుకుల పాఠశాల కు చెందిన ఎ. వర్షిత్ 571మార్కులు సాధించి తృతీయ స్థానం లో నిలిచారు.వీరిని ఉపాధ్యాయులు, అభినందనలు తెలిపారు ఈ సందర్బంగా మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి మాట్లాడుతూ మండలం లోని 13ప్రభుత్వ పాఠశాల లలకు గాను 12పాఠశాల లు 100శాతం ఉత్తీర్ణత సాధించాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ పక్షాన అభినందనలు తెలిపారు.

## హత్య కేసులో నలుగురు నిందుతులకు యావజ్జీవ కారాగార (జీవిత ఖైదు) శిక్ష..

- **నేరం చేస్తే శిక్షలు తప్పవు,శిక్షలతోనే సమాజంలో మార్పు.**
- **జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -29(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసులో నలుగురు నిందితులకు యావజ్జీవ కారాగార (జీవిత ఖైదు) శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 6,000-వేల రూపాయలు జరిమానా విధిస్తూ బుధవారం సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ కీలక తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు.ముస్తాబాద్ మండలం బధనకల్ గ్రామానికి చెందిన కస్తూరి రాంరెడ్డి, కస్తూరి కరుణాకర్ రెడ్డి ఇద్దరి మధ్య వ్యవసాయ భూమి సరిహద్దుల గురించి గొడవలు జరుగుతుండేవి వాటిని మనసులో పెట్టుకొని ఎలాగైనా కస్తూరి కర్ణాకర్ రెడ్డిని చంపాలని కస్తూరి రాంరెడ్డి అతని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు.

పథకం ప్రకారం తేదీ 27.12.2020 రోజున కరుణాకర్ రెడ్డి తన పొలంలో పని చేసుకుంటుండగా కస్తూరి రాంరెడ్డి అతని భార్య మంజుల, ఇద్దరు కుమారులు వెంకటేశ్ , మహేష్ లు అక్కడికి చేరుకుని నలుగురు కలసి కరుణాకర్ రెడ్డి ని గొడ్డలితో నరికి,కట్టెలతో కొట్టి చంపారు. ఈ కేసులో మృతిని సోదరి పద్మ పిర్యాదు మేరకు ముస్తాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి నిందుతులను రిమాండ్ కి తరలించారు.అప్పటి సిరిసిల్ల రూరల్ సీఐ ఉపేందర్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా,ఈకేసు విచారణ దశలో అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి,కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ రాజేందర్ నాయక్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 14 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించారు.శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితు లకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రు.6000 వేల రూపాయల జరిమానా విధించారు

సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని , శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులు, ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ, న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. కేసుల్లో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, పీపీలు పెంట శ్రీనివాస్,అశ్విన్,అప్పటి సి.ఐ లు సర్వర్,ఉపేందర్, మొగిలి, సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు, కోర్ట్ మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,కోర్టు కానిస్టేబుల్ రాజేందర్,దేవేందర్ ప్రస్తుత సి.ఐ నాగేశ్వరరావు,ఎస్.ఐ గణేష్ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

- **రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.**

మంచిర్యాల జిల్లా/మందమర్రి/ ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ -:

నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి కేటాయించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండలం బావురావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అర్హత కలిగి ఇందిరమ్మ ఇండ్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 100 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, మిగిలిన ఇండ్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రహదారుల విస్తరణలో భాగంగా బావురావుపేట గ్రామం నుండి కత్తెరసాల వరకు 5 కోట్ల రూపాయలు, బావురావుపేట నుండి కాచనపల్లి వరకు 3 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో రహదారులు, మురుగు కాలువల అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని తెలిపారు. భూ నిర్వాసితులకు 26 కోట్ల రూపాయల నష్టపరిహారం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. బోర్ వెల్ ల ఏర్పాటు ద్వారా నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 300 బోర్ వెల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. చెన్నూరు పరిధిలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో దాదాపు 5 వేల 500 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, ఈ విడతలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు చేపట్టిన నిర్మాణ పనులకు దశలవారీగా క్షేత్రస్థాయిలో పరిశీలించి బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 2వ విడత కార్యక్రమాన్ని జూన్ మాసంలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆర్.టి.సి. కార్మికుల సమస్యలు పరిష్కరించి, వారి హక్కులను రక్షించేందుకు కమిటీ వేసి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా జర్మన్ భాషను నేర్పించి ఉద్యోగ కల్పన దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. అంతకుముందు చెన్నూర్ మండల కేంద్రంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, తహసిల్దార్లు రాఘవేంద్రరావు, వనజ రెడ్డి లతో కలిసి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి చెన్నూరు మండల కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షల్లో బాలికలదే అవ్వ మండల ఫస్ట్ ర్యాంక్ మేఘన




ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 29(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పోత్కపల్లి పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని మేఘన 600కు 583 మార్కులు సాధించి మండల్ టాపర్గా నిలిచారు అదేవిధంగా సెకండ్ ర్యాంకులో అదే పాఠశాలకు చెందిన శ్రీవల్లి 579 మార్కులు సాధించారు థర్డ్ ర్యాంకు కనపర్తి పాఠశాలకు చెందిన కళ్యాణి 572 మార్కులు సాధించారు ఈ సందర్భంగా విద్యార్థులు పలువురు మాట్లాడుతూ కష్టపడి చదివి మార్కులు తెచ్చుకున్న ప్రతి విద్యార్థికి ఎంఈఓ వై రమేష్ ఉపాధ్యాయులు నాయకులు పలువురు సర్పంచులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు

## ఎన్టిపిసి డి టైప్ క్వాటర్ అంగన్వాడీ కేంద్రంలో ఈ సి సి ఈ డే



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి సి. పి టి ఎస్, డి టైపు క్వార్టర్స్ అంగన్వాడీ కేంద్రంలో ఈ సి సి ఈ డే, గ్రాడ్యుయేషన్ డే, సీమంతం కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా 23 వ డివిజన్ కార్పొరేటర్ బెంద్రం సువిత , 24వ డివిజన్ కార్పొరేటర్ కొలాని కవిత పాల్గొన్నారు. అంగన్ వాడి ఉపాద్యాయులు పద్మ, సుజాత స్వప్న ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో ఆయ పుష్ప మరియు పిల్లలు, తల్లిదండ్రులు, కాలని వాసులు ఉన్నారు.



## పదవ తరగతి పరీక్షల్లో బాలికలదే అవ్వ మండల ఫస్ట్ ర్యాంక్ మేఘన




ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 29(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పోత్కపల్లి పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని మేఘన 600కు 583 మార్కులు సాధించి మండల్ టాపర్గా నిలిచారు అదేవిధంగా సెకండ్ ర్యాంకులో అదే పాఠశాలకు చెందిన శ్రీవల్లి 579 మార్కులు సాధించారు థర్డ్ ర్యాంకు కనపర్తి పాఠశాలకు చెందిన కళ్యాణి 572 మార్కులు సాధించారు ఈ సందర్భంగా విద్యార్థులు పలువురు మాట్లాడుతూ కష్టపడి చదివి మార్కులు తెచ్చుకున్న ప్రతి విద్యార్థికి ఎంఈఓ వై రమేష్ ఉపాధ్యాయులు నాయకులు పలువురు సర్పంచులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారుల

## ఎఫ్సీఐ క్రాస్ రోడ్ లో వికాస తరంగిణి చలివేంద్రం ప్రారంభం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వికాస్ తరంగిణి ఎన్టిపిసి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎఫ్సీఐ సెంటర్లో చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలని కవిత రెడ్డి, వికాస తరంగిణి దీపిక, రంగారావు, లక్ష్మణ్ రావు, తిరుపతి రావు, శ్యాంసుందర్రావు, కె ఎస్ ఎన్ రావు, సంపత్ రావు, ప్రతాప్ రావు, కవిత, సతీష్ రావు, స్వాతి, మమత, లక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దుకై పోరాటాన్ని ఉధృతం చేయండి

- కార్మిక వర్గానికి ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర నాయకులు చిలుక శంకర్ పిలుపులి




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో "140వ మేడే" ను విజయవంతం చేయాలని కోరుతూ ఎన్టిపిసి ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో బుధవారంఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు చిలుక శంకర్.లి మాట్లాడుతూ మేడే ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఎన్ని సంవత్సరాలు గడిచినా కార్మిక వర్గం మేడే నుంచి స్పూర్తి పొందాల్సి ఉంటుందని అన్నారు. పెట్టుబడి దారి వ్యవస్థ ఉన్నంతకాలం కార్మికులు తమ ఐక్యతను చాటుకుంటూ ఉండాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఐరాపాలో జరిగిన పారిశ్రామిక విప్లవం నుండి ఆధునిక కార్మిక వర్గం ఉద్భవించిందని కొత్త యాంత్రి కరణ ఆవిష్కరణలతో పోటీ పడలేక పనిగంటలను తగ్గించాలని కార్మిక వర్గం పోరాడిందని మే ఒకటి 1886న అమెరికాలోని చికాగో లో 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ కార్మికులు నిరసనలు, ఆందోళనలు చేపట్టారని పెట్టుబడిదారి వర్గం ఈ శాంతియుత ప్రదర్శనలపై కాల్పులు జరిపిందని కార్మికులు తూటాలకు బలయ్యారని తిరుగుబాటు నాయకులను ఉరితీసారని కేసులు పెట్టి తీవ్ర అణిచివేతకు పాల్పడ్డారని జైలు శిక్షలు విధించారనీ ఈ కార్మికుల బలిదానాల రక్త దర్పణులతో మే డే చరిత్ర నిలిచిపోయిందని అన్నారు. ప్రతి సంవత్సరం మే.1న కార్మిక వర్గం మే డే ను అన్ని ప్రాంతాల్లో ఘనంగా జరుపుకుంటుందన్నారు. ఈ సంవత్సరం కూడా లేబర్ కోడ్స్ రద్దుకై పోరాటాన్ని ఉధృతం చేయండి అనే పిలుపుతో "140 వ మే డే " విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు పెరుక వెంకటస్వామి, దుర్గం రవీందర్, ఓ సుధాకర్, సత్తు, చందు, ఎం నాగరాజు. తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో రాంపురం విద్యార్థిని మనోష్ణ ప్రతిభ



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఏప్రిల్ 30(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో పదవ తరగతి ఫలితాల్లో కొత్తగూడ మండలం రాంపురం గ్రామానికి చెందిన చెన్నూరు మనోష్ణ అద్భుత ప్రతిభ కనబరిచింది. చెన్నూరు మహేందర్ – శృతి దంపతుల కుమార్తె అయిన మనోష్ణ, కొత్తగూడ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో చదువుతూ 549 మార్కులు సాధించింది. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి మెరిట్ సాధించిన మానసను గ్రామస్తులు . అభినందించారు. తన విజయం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజాదర్బార్ లో వచ్చిన అన్ని దరఖాస్తులు 3 నెలల్లో పరిష్కారం...

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సాధాబైనామా దరఖాస్తులు 45 రోజుల్లో పరిష్కారం..
- త్వరలో ఇందిరమ్మ ఇండ్ల రెండవ దశ ప్రారంభం.
- ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్)

ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన అన్ని దరఖాస్తులను మూడు నెలల కాలం లోపు పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి

**వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం

ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడినప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు అండగా నిలుస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలనే లక్ష్యంతో పరిపాలన కొనసాగుతోందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట 99 రోజుల పాటు విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పాలేరు నియోజక వర్గ పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీ లను క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు వ్యక్తిగతంగా ఉన్న సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతోందన్నారు. ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలను వారం రోజుల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గరిష్టంగా మూడు నెలలలోగా తప్పనిసరిగా పరిష్కరించేందుకు కట్టుదిట్టమైన ప్రణాళికతో పనిచేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. న్యాయబద్ధమైన ప్రతి దరఖాస్తును తప్పకుండా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో పదేళ్లపాటు పాలన చేసిన వారు ప్రజల కష్టాలను పట్టించుకోలేదని విమర్శిస్తూ, ధనిక రాష్ట్రంగా ఉన్నప్పటికీ పేదలకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన చేయలేదన్నారు. కానీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, ఆరెంపుల గ్రామానికి 109 ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు.



రూరల్ మండలం పరిధిలోని 12 గ్రామ పంచాయతీల్లో అభివృద్ధికి గత రెండున్నర సంవత్సరాల్లో 386 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని రైతులను భయపెట్టిన పరిస్థితులను గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు పూర్తి మద్దతుగా నిలుస్తోందన్నారు. వరి పంటకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నా మని తెలిపారు. అలాగే గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి పది సంవత్సరాలు పట్టిందని, ప్రస్తుత ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే మొత్తం 20,656 కోట్లతో సుమారు 25 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేయడం వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, ప్రతి ప్రజాదర్బార్‌లో అధికంగా ఇళ్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. గతంలో ధరణి పేరుతో ఏర్పడిన సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరించామని పేర్కొన్నారు. న్యాయమైన సాధా బైనామా దరఖాస్తులను రాబోయే 45 రోజుల్లో పరిష్కరించనున్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కొత్త ఆసరా పెన్షన్ల మంజూరు, రేషన్ కార్డుల జారీ వంటి అంశాలను సానుకూలంగా పరిశీలించి అర్హులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే త్వరలో ఇందిరమ్మ ఇండ్ల రెండవ దశను ప్రారంభించి మరింతమంది అర్హులైన పేదలకు గృహ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూలి పాలేరు నియోజకవర్గంలో ప్రత్యేకంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆరెంపుల నాల్గవ క్లస్టర్‌గా కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు తమ దరఖాస్తులతో పాటు సంబంధిత పత్రాలు సమర్పిస్తే సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని సూచించారు. మంత్రి ఆదేశాల మేరకు ప్రతి క్లస్టర్‌లో వచ్చిన దరఖాస్తులను నమోదు చేసి, వారం, నెల, మూడు నెలల వ్యవధిలో పరిష్కరించేలా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి దరఖాస్తును డిజిటల్‌గా నమోదు చేసి పారదర్శకంగా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్., విద్యుత్ శాఖ, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, అడిషనల్ ఎస్పీ, జిల్లా అధికారులు,ఆర్డీఓ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి ఫలితాలలో మళ్లీ విశ్వభారతి విద్యాసంస్థలదే విజయం

- మూడు పాఠశాలల్లో 100% రిజల్ట్స్









జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



పదవ తరగతి 25 – 26 ఫలితాలు లో రామగుండం మండలంలో ఎన్టిపిసి విశ్వభారతి విద్యాసంస్థలు విజయ యాత్ర కొనసాగించారు. మళ్లీ విశ్వభారతి విద్యాసంస్థల విద్యార్థులు టాపింగ్ టౌన్ గా నిలిచారు. 578 మార్కులతో అబ్దుల్ ఫరహాన్ ,574 వెంకట నారాయణ, 572 ఎం అంకిత్ రెడ్డి, 568 టీ మేఘన, 567 టీ అక్షయ సాధించారు. ఈ అఖండ విజయం సాధించిన సందర్భంగా విశ్వ భారతి పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులను తల్లిదండ్రులను ఉపాధ్యాయులను చైర్మన్ యాదగిరి గౌడ్ అభినందించారు .శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంచారు. ఈ అఖండ విజయం వెనుక ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల కృషి , తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉన్నదని వారిని అభినందించారు. సెయింట్ జోసెఫ్,విశ్వభారతి, నవోదయ హైస్కూల్ మూడు పాఠశాల విద్యార్థులు 100కు 100% పాస్ అయి రికార్డు సృష్టించారని తెలిపారు.

## హన్మకొండలో భద్రకాళి అమ్మవారి బ్రహ్మోత్సవాలు...!

- పెరిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

హన్మకొండలోని భద్రకాళి అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా పెరిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పెరిక మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హన్మకొండ, వరంగల్ పెరిక జిల్లా సంఘాల సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, పెరిక కుల సంఘాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, సంఘ అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కోకపేటలో నిర్మాణంలో ఉన్న సంఘ భవనం మన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం భక్తి, ఐక్యతకు ప్రతీకగా విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు దుండే మల్లేశం, బోడకుంట సుభాష్, మెరుగు నరేష్, గుండబోయిన భూమయ్య, కందుల పోచం, ఏ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిక సంఘ భవనానికి మల్లేశం అయిదు లక్షలు విరాళం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

హన్మకొండలోని భద్రకాళి అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా పెరిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కోకపేటలో నిర్మాణంలో ఉన్న సంఘ భవనానికి పెద్దపల్లి జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు దుండే మల్లేశం రూ.5 లక్షల విరాళాన్ని ప్రకటించి చెక్కును రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్ కి అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్య రాణి దుండే మల్లేష్ ను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మాట్లాడిన రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ , కోకపేటలో నిర్మాణంలో ఉన్న సంఘ భవనం మన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహకరించాలని, అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొంటుంది

- సారంగపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.
- డి.ఏం.డబ్ల్యు.ఓ నీరటి రాజేశ్వరి.



మంచిర్యాల జిల్లా/మందమర్రి/ ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ –

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని మంచిర్యాల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి నీరటి రాజేశ్వరి అన్నారు. మందమర్రి మండలం సారంగపల్లి గ్రామ శివారులోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.?రైతులు ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం తేమ శాతం లేకుండా ధాన్యాన్ని శుభ్రం చేసుకుని కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూకం వేయాలని మరియు రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శంకరపల్లి సర్పంచ్ పి. వెంకటేష్, చిర్రకుంట సర్పంచ్ఆర్. శ్రీలత తిరుపతి, సారంగపల్లి సర్పంచ్బి. రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందే రాంచందర్, మాజీ సర్పంచ్ అసంపల్లి రాజయ్య, మాజీ సర్పంచ్, ఆర్ కమల మనోహర్ రావు, పిపిసి ఇంచార్జ్ఈ.రాయమల్లు, పిఏసిఎస్ సెక్రటరీ జి.నరేష్ పరిసర గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థికి సైకిల్ వితరణ..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 వైరా (అక్షరం న్యూస్)

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాలా పుల్లారావు ఆధ్వర్యం లో డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ లయన్ లగడపాటి ప్రభాకరరావు పుట్టినరోజు సందర్భంగా వైరా కు చెందిన వేము సుమ శ్రీ కి సైకిల్ అందించారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఆదుకోవటం లో గ్రేట్ విజన్ క్లబ్ ముందు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమములో విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు వరలక్ష్మీ చింతోజు నాగేశ్వరరావు తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ ఉయ్యూరు రామకృష్ణ జాలా మహలక్ష్మి గోపి తదితరులు పాల్గొన్నారు.



### జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత యువతకు

# ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రధాన లక్ష్యం...

- **కొంగరకలాన్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరిగిన "గిరిదర్శక్" కార్యక్రమ ప్రారంభోత్సవంలో పాల్గొన్న... జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్)

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ భద్రాద్రి కొత్తగూడెం,ములుగు జిల్లాలను ప్రత్యేక దృష్టి

ఉన్న జిల్లాలుగా గుర్తించడం జరిగింది.గతంలో మావోయిస్టుల ప్రభావం అధికంగా ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఇప్పుడు నివసించే యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా మంగళవారం కొంగరకళాన్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా గిరిదర్శక్ కార్యక్రమాన్ని కూడా (ప్రాం ం బి. ంచాంం. భద్రాచలం,పర్ణశాల,కిన్నెరసాని వంటి ఆధ్యాత్మిక,ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతాలు కలిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన యువకులను గుర్తించి వారికి తగిన శిక్షణను ఇప్పించి ఇట్టి పర్యాటక స్థలాలలో వారిని నియమించే కార్యక్రమమే ఈ గిరిదర్శక్.మొదటి విడుతలో భాగంగా పదిమంది యువకులను గుర్తించి వారికి 21 నుండి 28 రోజుల పాటు జిల్లాలోని ఆయా ప్రదేశాల గురించి అవగాహన,మాట్లాడే తీరు,ప్రకృతి మరియు వన్యప్రాణుల గురించి జ్ఞానం,ప్రథమ చికిత్స వంటి విషయాలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. అటవీ, దేవాదాయ పర్యాటక, గిరిజనాభివృద్ధి శాఖలతో సమన్వయంతో పోలీసు శాఖ ఈ అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు .గిరిజన గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడే నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, స్థానిక జ్ఞానం ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి తదుపరి సరైన శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలియజేశారు.శిక్షణ పొందిన అభ్యర్థులకు వేతనాన్ని కల్పిస్తూ జిల్లాలోని వివిధ పర్యాటక ప్రదేశాల్లో భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటివరకు అభివృద్ధికి దూరంగా ఉన్న ఏజెన్సీ ప్రాంత ప్రజలను అభివృద్ధి వైపు నడిపించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇతర శాఖల సమన్వయంతో పోలీస్ శాఖ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూనే ఉంది.వినూత్నంగా చేపడుతున్న ఈ "గిరిదర్శక్" కార్యక్రమం ద్వారా ఎంతోమంది గిరిజన యువతకు మేలు జరుగుతుందని భావిస్తున్నామని ఎస్పీ ఆకాంక్షించారు.




## పదవ తరగతి ఫలితాల్లో వాణి విద్యాలయం ప్రభంజనం..











ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్)

పదవ తరగతి ఫలితాల్లో వైరా పరిధిలో గల వాణి వివేకానంద విద్యలయం ప్రభంజనం సృష్టించిందని పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు సార్ మరియు ప్రిన్సిపల్ వాణి మేడం తెలియజేశారు. బుధవారం వెలవడిన ఎస్ఎస్సి ఫలితాల్లో మా పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని వైరా నియోజకవర్గ స్థాయిలో మా పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిందని అత్యధిక మార్కులు సాధించిన వారిలో మాడుగుల కీర్తి ప్రణవి 582/600 ఓగిరాల జాహ్నవి 579/600 చంగల ఉష్రీ 577/600 కనగంటి తేజశ్రీ 572/600 అత్యుత్తమ మార్కులు సాధించారని సుమారుగా 37 మందికి 500 కి పైగా మార్కులు సాధించారని ప్రతి సంవత్సరం ఫలితాలలో మా వాణి విద్యాలయం విద్యార్థులు చరిత్ర సృష్టిస్తారని ఇలాంటి గొప్ప విజయం మా పాఠశాల కే సాధ్యమని వాళ్ళు తెలియజేశారు.. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్గంలో దారి మైసమ్మ ఆలయం విగ్రహ ప్రతిష్ట



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బుధవారం అంతర్గం మండలం పరిధిలోని నూతన దారి మైసమ్మ ఆలయంలో నిర్వహించిన దారి మైసమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.భక్తి శ్రద్ధల మధ్య జరిగిన ఈ మహోత్సవంలో స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రజల విశ్వాసాలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే గారి పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రాంత ప్రజలందరికీ దారి మైసమ్మ తల్లి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29( అక్షరం న్యూస్)

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ నాయకులగూడెం గ్రామం నందు దండు రాంబాబు -పుష్పావతి దంపతుల కుమారుడు రాంబాబు వెడ్స్ శ్రావణి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు,కొత్తగూడెం సొసైటీ మాజీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, రాఘవాపురం మాజీ సర్పంచ్ గరిక సాంబయ్య,వడుగు ఆదినారాయణ ,వడుగు నరసింహారావు , కోమారి రవీందర్, మండే బాబు,చింతాల నాగయ్య , వడుగు శ్రీనివాసరావు,దండు కృష్ణయ్య మండే పూర్ణచంద్రరావు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.



## గన్నవరం ఉన్నత పాఠశాలలో 14 మంది విద్యార్థులుఉత్తీర్ణత ..





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 వైరా (అక్షరం న్యూస్)

వైరా మండలంలోని గన్నవరం ఉన్నత పాఠశాలలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మొత్తం 14 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ గా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత పొందినట్లు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ,గన్నవరం ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు . 519మార్కులతో ఎస్ కె .సనా మొదటి స్థానం,514 మార్కులతో ఏ.వర్షిణి రెండవ స్థానంలో, 512మార్కులతో ఎస్.కె.సుహానా మూడో స్థానంలో ఉన్నారు. నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరినీ గ్రామస్తులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ గన్నవరం ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు ఉపాధ్యాయుల కృషి తో పట్టుదలతో బుధవారం ఉత్తీర్ణత సాధించారని పిల్లల తల్లిదండ్రులు అన్నారు.

## పదవతరగతి ఫలితాల్లో మెరిసిన పి.ఎం శ్రీ మోడల్ స్కూల్ విద్యార్థులు







మంచిర్యాల జిల్లా/మందమర్రి/ ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ -:

తెలంగాణా ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో మందమర్రి పట్టణంలోని పి.ఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు 99 శాతం మంచి ఫలితాలు సాధించి మండల టాపర్ లు గా నిలిచారని మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ సారాతస్నీమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో మొదటి స్థానం 578 మార్కులతో ఏం.డి చాహాత్, రెండవ స్థానంలో 575 మార్కులతో బి. శ్రీనిత్ వర్మ, 572 మార్కులతో ఎన్. హారిక మూడవ స్థానంలో నిలిచారు. 9 మంది విద్యార్థులు 550 మార్కులు సాధించారు,15 మంది విద్యార్థులు 540 పైగా మార్కులు సాధించారన్నారు. మండల స్థాయిలో మంచి ఫలితాలను సాధించిన విద్యార్థి విద్యార్థులను ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ స్కూల్ సిబ్బంది అభినందించారు. ఇలాంటి మెరుగైన ఫలితాలు సాధించడం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.

## ఉద్యోగులకు 'భట్టి' భరోసా

- **1000 కోట్ల బకాయిల విడుదల..**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకున్న ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు, పెండింగ్ బకాయిల చెల్లింపుల కోసం బుధవారం 1000 కోట్ల నిధులను విడుదల చేసింది. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా నిధుల విడుదలకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేశారు. అసెంబ్లీలో ఇచ్చిన హామీని ఈ నిర్ణయంతో ప్రభుత్వం నిలబెట్టుకుంది.గతంలో ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల్లో నెలకు ?700 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ హామీని మార్చి 2026 వరకు నిరంతరంగా అమలు చేసింది. అయితే ఉద్యోగుల ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఆ మొత్తాన్ని ?1000 కోట్లకు పెంచాలని ఉప ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ నిర్ణయానికి అనుగుణంగా ఏప్రిల్ నెలకు సంబంధించిన నిధులు వేగంగా విడుదల చేయబడ్డాయి.పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. అక్టోబర్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలను పూర్తిగా క్లియర్ చేయడం ద్వారా వేలాది మంది సీనియర్ పౌరులకు ఊరటనిచ్చింది.ఉద్యోగుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం, మెడికల్ బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకుంది. ప్రాధాన్యత క్రమంలో మెడికల్ బిల్లులు నిరంతరం క్లియర్ అవుతున్నాయి. అలాగే ఇతర సంక్షేమ చెల్లింపుల విషయంలో కూడా వేగవంతమైన చర్యలు కొనసాగుతున్నాయి.'



'ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు. వారి సమస్యల పరిష్కారం మా బాధ్యత" అనే నిబద్ధతతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. పెంచిన నిధులు, క్లియర్ చేసిన బకాయిలు ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగ వర్గాల సంక్షేమం పట్ల ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఉప ముఖ్యమంత్రి చొరవతో తీసుకున్న ఈ చర్యలు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఎప్పుడూ ఒక అడుగు ముందుంటుందనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి




## ఆర్జీ.1 ఏరియా ఆధ్వర్యం లో ఎన్టీపీసీ సమీపంలోని మల్కాపూర్ గ్రామములో ఉచిత మెడికల్ క్యాంప్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఏరియా. 1 పరిది లోని ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆర్జి. 1 జి. యం డి.లలిత్ కుమార్ సూచన మేరకు బుధవారం మల్కాపూర్ గ్రామములో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఇట్టి మెడికల్ క్యాంపునకు మేడిపల్లి ఓసి ఒ జిడికె 1 గ్రూఫ్ ఏజంట్ శ్రీ లకిడి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిభిరమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి లకిడి రమేష్ మాట్లాడుతూ సింగరేణిలో ప్రభావిత గ్రామమైన మల్కాపూర్ గ్రామస్తుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈ వైద్య శిభిరం నిర్వహించటం జరిగిందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ విషయంలో సింగరేణి ఉద్యోగులతో పాటు ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని తెలిపారు. ఇట్టి వైద్య శిభిరంలో వేసావి కాలం దృష్ట్యా ప్రత్యేకించి అనారోగ్య సమస్యలు, రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ అవగాహన కల్పించారు. అనంతరం సీజనల్ వ్యాధులకు సంబధించి జ్వరం, జలుబు, బిపి, షుగర్, తదితర వ్యాధులకు సంబధించి 65 మందికి పరిక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రములో వడ్లూరి రవి డివిజన్ కార్పోరేటర్ డాక్టర్ కారం పద్మ, డాక్టర్ మురళీకృష్ణ, డివై.పియం నాగుల వేణు, మేడిపల్లి ఓసిపి మేనేజర్ మల్లిఖార్జున్, పర్యవరణ అధికారి వేణు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన.. కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళమల్లికార్జున రావు తుమ్మలపల్లి రమేష్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి నరసింహారావు లేయమ్మ దంపతుల కుమారుడు నూతన వరుడు వెంకట్ -శృతి ల వివాహం బుధవారం అన్నారుగూడెం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మారెళ్ళ మల్లికార్జున రావు తుమ్మలపల్లి రమేష్. హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ అలవాల భారతి దావీదు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి 20 వేలు ఆర్థిక సాయం ..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీటెక్ చదువుతున్న నిరుపేద విద్యార్థిని కి రూ 20.000 లను జిల్లా మార్కెట్ కోఆర్డినేటర్ లయన్ లగడపాటి ప్రభాకర్ రావు పుట్టినరోజు పురస్కరించుకుని వారి దాతృత్వంతో బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్ ద్వారా అనేకమంది విద్యార్థిని విద్యార్థులకు చదువులు నిమిత్తం సహాయ సహకారాలు అందించామని పై చదువులు నిమిత్తం ఎంతోమందికి ఆర్థికంగా ఆదుకున్నామని తెలిపారు. విద్యార్థి విద్యార్థులు చదువులో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ లయన్స్ క్లబ్ సభ్యులు ఏపూరి రాజారావు పులి కృష్ణార్జునరావ్ సుగ్గల మాధవి తిరుపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పేద విద్యార్థికి సైకిల్ బహుకరణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తమ దివంగత కుమారుని జయంతిని పురస్కరించుకుని ఓ విద్యార్థినికి సైకిల్ బహూకరించి దాతృత్వాన్ని చాటుకున్నారు గోదావరిఖనికి చెందిన సిరిపురం శ్రీనివాస్-మమత దంపతులు. సుమారు సంవత్సరం క్రితం అకాలమరణం చెందిన తమ కుమారుడు వంశీ స్మారకార్థంగా బుధవారం ఆయన జయంతిని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాలకుర్తి మండలం బసంత్ నగర్ గుట్ట క్వార్టర్స్ కాలనీకి చెందిన ఐఎంఎస్ పదవ తరగతి విద్యార్థిని అదితికి సైకిల్‌తో పాటు స్కూల్ బ్యాగ్‌ను అందజేశారు శ్రీనివాస్-మమత దంపతులు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పుట్టెడు దుఃఖంలోనూ కుమారుని స్మారకార్థం సమాజంలో అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా ఇతరుల కళ్లల్లో ఆనందాన్ని చూడాలనే సంకల్పంతో సాయానికి ముందుకు వస్తున్న సిరిపురం శ్రీనివాస్-మమత దంపతులు అభినందనీయులని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని జయంతులు, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి సందర్భాలలో దాతలు ముందుకు వచ్చి సమాజంలో అవసరమైన వారికి తమ వంతు సాయం అందించాలని వారు పిలుపునిచ్చారు. కాగా తమ అవసరాన్ని గుర్తించి, అడగకుండానే సైకిల్, బ్యాగ్ బహూకరించిన సిరిపురం దంపతులకు, అదితి, ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో వంశీ సోదరుడు సూర్య, ప్రముఖ కళాకారులు మేజిక్ రాజా, చంద్రపాల్, బోడకుంట వెంకటరాజం, అట్ల జగ్గయ్య, అదితి తల్లిదండ్రులు సంతోష్ కుమార్-అనిత కుమారి, కాలనీవాసులు పిట్ట శంకర్-వాణి, కుమార్-పద్మ, సంజన, జ్యోతిర్మయి, జీ.విశ్వనాథ్, జీ.కుమార్, సునీల్ శర్మ, హరీందర్ యాదవ్, మేనేజర్ యాదవ్, కవిత, మొగిలి పద్మ, శ్రీలత, మోనిక పాల్గొన్నారు.

## అసిస్టెంట్ లేబర్ అధికారికి దుర్గం క్రాంతికి బి.ఆర్.ఎస్ నాయకుల అభినందన



మంచిర్యాల జిల్లా/మందమర్రి/ ఏప్రిల్ 29/అక్షరం న్యూస్ – : మంచిర్యాల కార్మిక సహాయ కమిషనర్ గా నియమితులై బాధ్యతలు చేపట్టిన దుర్గం క్రాంతిని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మందమర్రికి చెందిన బి.ఆర్.ఎస్ నాయకులు ఎం.డి అబ్బాస్, బర్ల సదానందం, ఒడ్డం సాగర్ బాబు, ఎండి మజార్, సలావుద్దీన్, నోముల శ్రీధర్ గౌడ్ లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు..

- **కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 తల్లాడ (అక్షరం న్యూస్)

బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకుకాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులుఅడపా అనిల్ చౌదరి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కృషి, పట్టుదల, సమయపాలనతో సాధించిన ఈ విజయము మీ భవిష్యత్తుకు ఒక బలమైన పునాది అని ఆయన పేర్కొన్నారు.విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల మార్గదర్శకం, తల్లిదండ్రుల ప్రోత్సాహంఎంతో కీలక పాత్ర పోషించిందని ఆయన అభినందించారు. పరీక్షల్లో విజయం సాధించిన ప్రతి విద్యార్థి మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని, దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.అదేవిధంగా: ఆశించిన ఫలితాలు రాని విద్యార్థులు నిరుత్సాహ పడకుండా మరింత కృషి చేసి భవిష్యత్తులో విజయాలను సాధించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విజేతలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని అడపా అనిల్ ఆకాంక్షించారు.

## సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులుగా భూక్యా నరసింహారావు నియామకం..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29( అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే భూక్యా నరసింహారావు కికీలక బాధ్యతలు దక్కాయి. సేవాలాల్ సేన కేంద్ర కమిటీ (తెలంగాణ రాష్ట్రం) ఆయనను ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులుగా నియమిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు బాణోత్ హుస్సేన్ నాయక్ మరియు వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని, నరసింహారావు అనుభవం మరియు నాయకత్వ పటిమతో సంస్థ మరింత బలోపేతం అవుతుందని కమిటీ ఆకాంక్షించింది.ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. జాతి ఐక్యత, సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ కోసం నిస్వార్థంగా పనిచేస్తానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్ర మరియు జాతీయ నాయకుల సూచనలను పాటిస్తూ, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు. నరసింహారావు నియామకం పట్ల స్థానిక నాయకులు మరియు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు సామాజిక ఉద్యమాభివందనాలు తెలియజేశారు.

## వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ పేర్లు నమోదు ఉన్న ..మార్క్ ఫెడ్

### పోర్టల్ లో పేర్లు కనిపించడం లేదని ..రైతులు నుంచి మొక్కజొన్న కొనుగోలు తిరస్కరించిన సిబ్బంది ..

- మా పంట కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి కి రైతులు వినతి..
- కౌలు రైతుల నుంచి పంట కొనుగోలు చేయాలి..
- పామాయిల్ లో అంతర పంట మొక్కజొన్న సాగు చేసిన.. రైతులు నుంచి మొక్కజొన్న కొనుగోలు చేయాలి ..

రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్)

వైరా మండలం అష్ణగుర్తి గొల్లెన్ పాడ్ గ్రామాల్లో రైతులు రబీ సీజన్లో మొక్కజొన్న సాగు చేసి వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ నమోదు లో కూడా మొక్కజొన్న సాగు చేసినట్లు సమాచారం చూపిస్తుంది. మొక్కజొన్న కొనుగోలు చేస్తున్న మార్క్ ఫెడ్ పోర్టల్ లో వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ లో పేర్లు కనిపించడం లేదని ఆ రైతులు నుంచి మొక్కజొన్న కొనుగోలు చేయడం లేదు, మా పంట వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ జాబితా ప్రకారం కొనుగోలు చేయాలని రైతులు వైరా మండల వ్యవసాయ శాఖ అధికారి ముంజఖాన్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో రెండు, మూడు రోజులు కౌలు రైతుల నుంచి ధృవీకరణ పత్రాలు ఆన్లైన్ చేసి మొక్కజొన్న కొనుగోలు చేసిన మార్క్ ఫెడ్ అధికారులు కౌలు రైతుల ఆన్లైన్ నిలుపుదల వల ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు, వ్యవసాయ శాఖ అధికారులు నుంచి రబీ సీజన్లో మొక్కజొన్న సాగు చేసిన రైతులు జాబితా తీసుకుని మొక్కజొన్న కొనుగోలు చేస్తున్న మార్క్ ఫెడ్ తమ వద్ద ఉన్న రైతులు జాబితా లో కొందరు పేర్లు మిస్ కావడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు .వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ జాబితా లో రైతులు పేర్లు కొందరు నమోదు కాలేదని ఇబ్బందులు పడుతున్నారని మరోవైపు జాబితాలో పేర్లు మిస్ చేయడం సరికాదని వ్యవసాయ అధికారుల ధృవీకరణ తో మొక్కజొన్న కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రోత్సాహం తో ఖమ్మం జిల్లా లో పామాయిల్ సాగు పెరిగింది అని అట్టి పామాయిల్ తోటల్లో అంతర పంట మొక్కజొన్న సాగు చేసిన రైతులు తమ పేర్ల వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ లో లేకపోవడం వల్ల మొక్కజొన్న విక్రయం చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు అని, పామాయిల్ తోటల్లో అంతర పంట మొక్కజొన్న సాగు చేసిన రైతులు నుంచి పంట కొనుగోలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతులు వెంపటి వెంకటేశ్వరరావు, చంద్ర వెంకట్రావు, రాజేంద్ర ప్రసాద్, లక్ష్మణ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూర్ గురుకుల విద్యార్థుల ప్రభంజనం..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్)

పదో తరగతి పరీక్షల్లో ఏన్కూరు గురుకుల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 69 మంది విద్యార్థులకు గాను 69 మంది 100% ఉత్తీర్ణత సాధించారు. సిహెచ్ సాత్విక్ 583 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థాయిలో నిలిచాడు. 575 వై.రోహిత్ , 573 ఐ. రేవంత్, 562 వేణు భార్గవ్ 560 జి రాహుల్ లు అత్యధిక మార్కులు సాధించారు. 550 పైన 11 మంది,500 పై 53 మంది, 450 పైన 13 మంది,400 పైన 2 ఇద్దరు, 350 పైన 01 విద్యార్థులు మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ వేము రాజు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.







## వరి ధాన్యం కొనుగోలులో గింజ కటింగు ఉండదు..

- **మార్క్‌ఫెడ్ ద్వారా మక్కాజొన్నల కొనుగోళ్లు దళారుల మాట నమ్మొద్దు ప్రభుత్వ విప్**

ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 29(అక్షరం న్యూస్)

రైతులు దలార్ల మాటలు నమ్మవద్దని మార్క్ పెడ్ ద్వారానే మొక్కల కొనుగోలు కేంద్రాలు నడుస్తాయని ఎవరు కూడా ఆందోళన పడవద్దు అని అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో ఐకెపి సింగిల్ విండో మరియు ఐకెపి డీసీఎంఎస్ ద్వారా మక్కలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళారుల మాటలు నమ్మొద్దని డీసీఎంఎస్ ద్వారా మొక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని మన మండలంలో రెండు మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు అదేవిధంగా రైతులు మక్కలు గాని వడ్లు గాని ఒక గింజ కటింగ్ లేకుండా కోనిపించే బాధ్యత నాదని అన్నారు గత ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలు చోటు చేసుకోవడం వలనే రైతులు నష్టపోవడం జరిగిందని అలాంటి పరిస్థితి ఇప్పుడు రాదని ప్రతి రైతు ధైర్యంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు. పిట్టల రవికుమార్ ముదిరాజ్ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రెడ్డి రజనీకాంత్ సింగిల్ విండో మాజీ చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి. డీసీఎంఎస్ మక్కల కొనుగోలు కేంద్ర ఇన్చార్జి తీర్థాల శ్రీనివాస్ ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్. నాయకులు ఆకుల మహేందర్ బోడకుంటి శంకర్ కోట సత్యనారాయణ రెడ్డి . సర్పంచులు గోలి లింగారెడ్డి గంగిశెట్టి ప్రభాకర్ నరసింహారెడ్డి రంగు మల్లేష్ నాయకులు గొర్ల శ్రీనివాస్ ఖ్యాతం వెంకటేశ్వర్లు గడిగొప్పుల సంతోష్ చింతం కుమారస్వామి నాగపురి రవి తీర్థాల వీరన్న మిన్గు సంతోష్ వంగ రవీందర్ పిట్టల నరసింగం తీర్థాల రాజారాం తోపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఐకెపి అధికారులు డీసీఎంఎస్ అధికారులు తోపాటు రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లి బాబు యాదవ్ ..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్)

మండుటెండలు 46 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్నప్పటికీ మంచి వివాహ ముహూర్తాలు ఉండటంతో రాజకీయ నాయకులకు వివాహాలకు హాజరు కావటం తప్పనిసరి అయింది. ఈ నేపథ్యంలో మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్ పలు వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. బుధవారం నాడు ఈ ఆర్ ఆర్ రిసార్ట్స్ ఖమ్మంలో జరిగిన కుర్రి శ్రీనివాసరావు - విజయ ల కుమారుడు ఉదయ్ తేజ్ కుమార్ యాదవ్ - ప్రవీణ( మదిర మండలం రొంపిమళ్ల గ్రామానికి చెందిన బాజినేని ఆంజనేయులు మల్లీశ్వరి ల కూతురు ) వివాహం,పండితాపురం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్



లో జరిగిన శివరాత్రి వెంకన్న- వసంత ల కూతురు శ్రీ త్రివేణి- ప్రమోద్ కుమార్ ( హైదరాబాద్ కు చెందిన గట్ల చంద్రశేఖర్- విజయ ల కుమారుడు ) ల వివాహం, వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్, ముచ్చర్ల గ్రామంలోని ఫంక్షన్ హాల్లో జరిగిన పొన్నెకల్లు గ్రామానికి చెందిన బొరి గొర్ల రమేష్ - పార్వతి ల కుమారుడు నవీన్= నవ్యశ్రీ( ఏన్కూర్ మండలం తూతకలింగన్నపేట గ్రామానికి చెందిన పల్లెబోయిన ముత్తయ్య - నాగమణి ల కూతురు) వివాహం జరిగింది. ఈ శుభకార్యాలన్నింటిలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ అక్షింతలు వేసి కలకాలం నిండు నూరేళ్లు అన్యోన్య దాంపత్యంతో చల్లగా జీవించాలని, పిల్లాపాపలతో అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, దమ్మాలపాటి సత్యనారాయణ, సత్తి వెంకన్న డాక్టర్ నాగేశ్వరరావు బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక శోభితం.. కోక్యాతండా కన్నులపండువగా కోదండ

- రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ..
- వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొంగులేటి..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్)

కూసుమంచి : మండలంలోని కోక్యాతండాలో బుధవారం ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయ ధ్వజస్తంభం, నాభిశిల, బొడ్రాయి, ముత్యాలమ్మ దేవాలయాల ప్రతిష్ఠా మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

### మంత్రోచ్ఛారణలతో మారుమోగిన తండా..

ఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ తండాలో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. శాస్త్రోక్తంగా జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజల్లో ఆయన పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు.



## ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకం

- మందమర్రి ఏరియా జీ.ఎం ఎన్.రాధాకృష్ణ.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 29/అక్షరం న్యూస్ – :

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన గుర్తింపు సంఘం (ఏ.ఐ.టి.యు.సి) యూనియన్ తో 17 వ స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించారు. సింగరేణి కార్మికుల పలు సమస్యలపై మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ బుధవారం గుర్తింపు కార్మిక సంఘం (ఏ.ఐ.టి.యు.సి) మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణపూర్ సెక్రటరీ అక్బర్ అలీ, మరియు ఏ.ఐ.టి.యు.సి నాయకులతో నిర్మాణాత్మక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జి.ఎం ఎన్.రాధాకృష్ణ గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అని సింగరేణి సంస్థ ఉత్పత్తి మరియు ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రాదాన్యతను ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా గడిచిన సమావేశంలో జరిగిన పనుల యొక్క పురోగతి గురించి చర్చించారు.ఈ సందర్భంగా జి.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు, ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.టి.యూ.సి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదీర్, డీజీఎం పర్సనల్ అశోక్, డీజీఎం ఐ ఈ డి కిరణ్ కుమార్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జా, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, ఏరియా స్టోర్స్ డీ.జీ.ఎం ఈ అండ్ ఎం.సురేష్, డీ.జీ.ఎం వర్క్ షాప్ ఈ అండ్ ఎం దూప్ సింగ్,డి.వై.పి.ఎం సందీప్, సివిల్ ఎస్.ఇ శ్రీధర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కంది శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల ముంగిటకే పాలన.. సమస్యల పరిష్కారమే లక్ష్యం..

- 3 నెలల్లో దరఖాస్తుల కొలిక్కి కార్యాచరణ..
- పాలేరు ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్)

కూసుమంచి :ప్రజల సమస్యలను వారి గడప వద్దే పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వెల్లడించిన కీలక అంశాలు ఇవే:





**సమస్యలకు డెడ్‌లైన్ :**

ప్రజల నుంచి వచ్చిన న్యాయబద్ధమైన దరఖాస్తులన్నింటినీ మూడు నెలల్లోగా పరిష్కరించేందుకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించామన్నారు.

క్లస్టర్ విధానం : పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని 3 క్లస్టర్లుగా విభజించి, ప్రతి దరఖాస్తుపై జవాబుదారీతనంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూములకు 'భూధార్' : భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం మనిషికి ఆధార్ లాగే, ప్రతి భూమికి 'భూధార్' నంబర్ ఇస్తున్నాం అని కూసుమంచి మండలంలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు : అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. నిర్మాణ పురోగతిని బట్టి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా బిల్లులు జమ చేస్తున్నాం అని తెలిపారు.

**మెగా జాబ్ మేళా :**

నిరుద్యోగ యువత కోసం మే 4న ఖమ్మంలో భారీ జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. 80కి పైగా కంపెనీలు ఇందులో పాల్గొంటాయి అని తెలిపారు. నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు భరోసా : వరి, మొక్కజొన్న పంటలను మద్దతు ధరకే కొనుగోలు చేస్తున్నామన్నారు. నిధులను రికార్డు సమయంలో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. అధికారులకు ఆదేశం : భూసేకరణ వంటి పెండింగ్ అంశాలను వారం రోజుల్లోగా పరిష్కరించాలని యంత్రాంగాన్ని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల గడప వద్దకే పరిపాలన --
## సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది...

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- 3 నెలల్లో న్యాయబద్ధమైన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కార్యాచరణ..
- మే 4న మెగా జాబ్ మేళా -- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు..
- వరి, మొక్కజొన్న పంటలను కనీస మద్దతు ధర (ఎంఎస్పి) పై కొనుగోలు
- కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ..
- ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్)

ప్రజల సమస్యలను వారి గడప వద్దనే పరిష్కరించడం ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

బుధవారం కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశలను గత పాలకులు విస్మరించడంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించేలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.గతంలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కాలేదని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అధికారులను ప్రజల వద్దకు పంపించి దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కరించామని అన్నారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తైన సందర్భంగా మరోసారి 99 రోజుల ప్రజా ప్రగతి ప్రణాళికను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ పరిధిలో 10 నుంచి 13 గ్రామ పంచాయతీలను చేర్చి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. మూడు నెలల్లో న్యాయబద్ధమైన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించామని, ప్రతి దరఖాస్తుపై జవాబుదారీతనంతో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, నిర్మాణ పురోగతిని బట్టి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేయడం వల్ల ప్రభుత్వంపై విశ్వాసం పెరగడంతో ప్రజా దర్బార్‌లో వచ్చే దరఖాస్తులలో ఎక్కువ శాతం ఇందిరమ్మ ఇండ్ల కోసమే ఉంటున్నాయని తెలిపారు.ధరణి వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను భూభారతి ద్వారా పరిష్కరించామని, సాదా బైనామా దరఖాస్తులను కూడా నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. భూ సేకరణలో వచ్చిన సమస్యలను కూడా పరిష్కరిస్తూ, పెండింగ్ అంశాలను వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూ సర్వే చేపడుతున్నామని, రిజిస్ట్రేషన్ సమయంలో తప్పనిసరిగా సర్వే చేసి మ్యాప్ నమోదు చేసే విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. మనిషికి ఆధార్ కార్డు లాగా ప్రతి భూమికి ప్రత్యేకంగా భూధార్ నెంబర్ ఇచ్చే వ్యవస్థను ప్రవేశపెడుతున్నామని, పైలట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాల్లో అమలు చేస్తున్నామని, కూసుమంచి మండలంలో కూడా అమలు జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో పాలేరు నియోజక వర్గం ముందుంటుందని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా వరి, మొక్కజొన్న పంటలను పెద్ద ఎత్తున రైతులు పండించారని, వాటిని కనీస మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, పంటకు సంబంధించిన చెల్లింపులను రికార్డు సమయంలో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.మే 4న ఖమ్మంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, 80కి పైగా కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ కూసుమంచి మండలంలోని మొదటి క్లస్టర్ పరిధిలో నేడు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను స్వీకరించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటుందని చెప్పారు.ప్రజల గడప వద్దకే పరిపాలన తీసుకు రావడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. దరఖాస్తుల్లో సంపూర్ణ కాంటాక్ట్ వివరాలు ఇవ్వాలని ప్రజలకు సూచించారు.అనంతరం మే 4న జరిగే మెగా జాబ్ మేళా పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..







# మధు ఏజెన్సీస్ షోరూం ను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 29 / అక్షరం న్యూస్ –:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం లోని శ్రీనగర్ కాలనీ 3వ లైన్ లో నూతన మధు ఏజెన్సీస్ ఎలక్ట్రానిక్స్ షోరూం ను ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించిన కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి షైక్ సాబీర్ పాషా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్. ఈ సందర్భంగా మధు ఏజెన్సీస్ నిర్వాహకులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు డా. నయీమ్ ఖురేషి, అమృతపల్లి కోటేశ్వరరావు, జల్లేపల్లి కాశీ విశ్వనాథం, ఉర్దూఘర్ కార్యదర్శి ఎండి షరీఫ్, ఎండి యాకుబ్ పాషా 54 డివిజన్, మద్దెల శివకుమార్, డా. షేక్ ఖలీల్, డా. షైక్ ఖాదర్, జాఫర్ ఖురేషి, అమీర్ ఖాద్రి, బాబు జాని ఖాన్, ఎండీ సిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ ఏం ఏ వాహబ్, మోడెం మోహన్ రావు, పైడిమర్ల శ్రీనివాస్ రెడ్డి, మొరిశెట్టి మోహన్ రావు, లగడపాటి రమేష్, చాంద్, షైక్ జహంగీర్, బాసిత్ భాయ్, కరీం పాషా, ఎండీ జమీల్, షఫీ, ఎండి జమాల్, ఫరీద్, బాబర్, తదితరులు పాల్గొన్నారు.

# సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, తహసిల్దార్



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 29(అక్షరం న్యూస్)

సాదా బైనామా సమస్యలకు పరిష్కరించేందుకు ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చిందని దాన్ని రైతులంతా వినియోగించుకోవాలని తహసిల్దార్ దిరాజ్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో తన చాంబర్లో మాట్లాడుతూ మండలంలో 2020 నుంచి పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను 350 ఉన్నాయని వాటిని పరిష్కరిస్తామని గతంలో ఉన్న నిబంధనలను సడలిస్తూ.. ఇకపై కేవలం కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకునేలా జీవో 76 విడుదల చేయడం జరిగిందని వెల్లడించారు. దీనివల్ల మండల వ్యాప్తంగా మందికి పైగా రైతులకు మేలు జరుగుతుంది. అలాగే భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రతి సర్వే నెంబర్‌కు 'భూధార్' కేటాయించనున్నట్లు తెలిపారు. సాదాబైనామా సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపే క్రమంలో.. కొనుగోలుదారు, అమ్మకందారు ఇద్దరి నుంచి అఫిడవిట్ తీసుకోవాలన్న నిబంధన వల్ల క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని.. ఇకపై కేవలం కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకోవాలని నిర్ణయించామన్నారు. ఈ మేరకు జీవో 76 విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 9 లక్షలకు పైగా సాదాబైనామా దరఖాస్తుదారులకు లబ్ధి చేకూరనుందని చెప్పారు. ఈ విధంగా లబ్ధిదారులు సమర్పించుకునే కాగితాలు సాదా బైనమా పేపరు ఆధార్ కార్డు పానీ నకల్ పత్రాలు మరియు భూమి అమ్మిన వ్యక్తి నీ తప్పకుండా తీసుకురావాలి అంతేగాక భూమి అమ్మిన ప్రతి వ్యక్తికి నోటీసు ఇవ్వడం జరుగుతుందని నోటీసులు తప్పకుండా తీసుకోవాలని ఆ నోటీసులు తప్పకుండా తీసుకొని తమ దగ్గర రావాలని ఏమైనా ఆధారాలు ఉంటే తీసుకురావాలని కోరారు. పట్టాదారు భూమి అమ్మిన వ్యక్తి మనిషి అందుబాటులో లేకపోతే వారి వారసులు లేదా మీరు కొనుగోలు చేసిన భూమి పక్కన రైతులు ఇద్దరిని తీసుకొని వచ్చి వాంగ్మూల విప్పియాలని తెలిపారు ఈ అవకాశాలు రైతులంతా వినియోగించుకోవాలని తహసిల్దార్ దిరాజ్ కుమార్ కోరారు

# పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు





- ఎమ్మెల్యే చొరవతో నియోజకవర్గంలో వేగంగా 3500 ఇళ్ల నిర్మాణాలు.
- పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాల పూర్తికి అధికారులు చొరవ చూపాలి.
- సాంకేతిక లోపాలను సరిచేసి లబ్ధిదారులకు అండగా ఉండాలి.
- నియోజకవర్గ వ్యాప్తంగా పేదలకు చేరువవుతున్న సంక్షేమ ఫలాలు.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

భద్రాద్రి కొత్తగూడెం/ చుంచుపల్లి / ఏప్రిల 29 / అక్షరం న్యూస్ –: పేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సాగుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. చుంచుపల్లి మండలంలోని పెనగడప గ్రామంలో నీడాల సుధాకర్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని సోమవారం ఆయన కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా పేద ప్రజల కోసం మంజూరైన 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తవుతున్నాయని, ఇప్పటికే 70 శాతం మేర ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులను అధికారులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, ఏవైనా సాంకేతిక లోపాలు ఉంటే వెంటనే సరిచేసి లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన కోరారు. పేదలకు గూడు కల్పించే ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ కారం సీతారాములు, ఉప సర్పంచ్ గోరె బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, నాయకులు నీడాల సుధాకర్, కుంచం కుమార్, కట్ట సత్యనారాయణ, మేఘనాధం, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలును వెంటనే ప్రారభించాలి




జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 29: కంచనపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో మక్కల కొనుగోలును వెంటనే ప్రారంభించాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేష్ డిమాండ్ చేశారు. కంచనపల్లిలోని దాన్యం కొనుగోలు కేంద్రంను సిపిఐ నాయకులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ మడలంలోని గబ్బెట, కోడూరు, బాంజీపేట, కన్నాయిపల్లి, కంచనపల్లి గ్రామాలకు చెందిన సుమారు 351 మశీది రైతులు 15 రోజుల నుండి కొనుగోలు కేంద్రానికి తీసుక వచ్చిన మక్కలను ఎప్పుడు కొనుగోలు చేస్తారో అని ఎదుర చూస్తున్న ఇప్పటి వరకు కొనుగోళ్లను ప్రారంభించక పోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల అధికారులు వెంటనే మక్కల కొనుగోలును ప్రారంభించాలని. లేని పక్షంలో రైతులందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పసుల డానియేలు, సుద్దాల శ్రీకాంత్, గొంగళ్ల దేవిడ్ తదితరులు పాల్గొన్నారు

# రైతుముంగిట 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

- పెనగడపలో ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని.
- తూకంలో పారదర్శకత పాటించి రైతులకు అండగా నిలవాలి.
- మద్దతు ధర దక్కేలా అధికారులు, ఐకేపి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి.
- తేమ శాతం నెపంతో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు.
- దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించ్చవద్దు.
- కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన కనీస వసతులు కల్పించాలి.
- చెల్లింపులు సకాలంలో జరిగేలా పర్యవేక్షణ వేగవంతం చేయాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / ఏప్రిల్ 29 / అక్షరం న్యూస్–: నియోజకవర్గానికి ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరయ్యాయని, రైతుల కష్టాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నామని, అందుబాటులోకి వచ్చిన ఈ 22 కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. బుధవారం చుంచుపల్లి మండల పరిధిలోని పెనగడప గ్రామంలో నూతనంగా మంజూరైన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రైతుల కష్టాలను, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక కృషితో గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో కేంద్రాలను మంజూరు చేయించామని తెలిపారు. అధికారులు, ఐకేపి సిబ్బంది కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, ముఖ్యంగా తూకం విషయంలో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు, తేమపేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, సరిపడ గోనె సంచులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజ ఐకేపీ ద్వారా కొనుగోలు జరుగుతుందని, దళారుల మాయమాటలు నమ్మి తక్కువ ధరకు అమ్ముకోవద్దని కోరారు. కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం విక్రయించిన అనంతరం రైతుల ఖాతాల్లోకి సకాలంలో నిధులు జమ అయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. రైతు పక్షపాతిగా ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఎంపిడివో శుభాషిణి, తహసీల్దార్ నాగరాజు, సర్పంచ్ కారం సీతారాములు, ఉప సర్పంచ్ గోరె బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, నాయకులు నీడలా సుధాకర్, కుంచం కుమార్, కట్ట సత్యనారాయణ, మేఘనాధం, తాజుద్దీన్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోల రవాణా వేగవంతంగా జరగాలి

-●జనగామ జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 29: ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా అధికారులతో పాటు నిర్వాహకులు బాధ్యతయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మండలంలోని కోమల్లలో ఏర్పాటు చేసిన ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి కొను గోలుకు సంబంధించిన వివరాలను అధికారులతో పాటు నిర్వాహకులఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఎలాంటి జాప్యం జరుగకుండా టోకెన్ పద్దతి ద్వారా ధాన్యాన్ని ఏ రోజుకారోజు కొనుగోలు చేయాలని, ఆ వెంటనే ట్యాగు చేసిన మిల్లులకు తరలించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో నిర్వాహకులు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కొనుగోలు నిర్వాహక కమిటి సభ్యులు గడెం సునీత, వెలిశాల వనిత, చిల్కూరి రజిత, బంద సునీత, చింతకింది ఎలేంద్ర తదితరు లు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్




ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 29(అక్షరం న్యూస్)

బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ,కళాశాల బంద్ కి పిలుపునివ్వగా బుధవారం పోత్కపల్లి పోలీసులు బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ ను ముందస్తు అరెస్ట్ చేశారు...ఈ సందర్భంగా మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ముట్టడి,పోస్ట్ కార్డు ఉద్యమం, కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేయడం, బుధవారం కళాశాల బంద్ నేపథ్యంలో అర్ధరాత్రి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను.ఎవరైనా స్వేచ్ఛగా తమ నిరసనలు తెలుపవచ్చు అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు, మాటల వరకే పరిమితం అయ్యాయి... ఇలాంటి అక్రమ అరెస్టుల ద్వారా ప్రజా వ్యతిరేకత నుండి ప్రభుత్వం తప్పించుకోలేదు. విద్యార్థి విభాగం నుండి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్న అక్రమ అరెస్టుల ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నో రోజులు నడపలేరు కావున ప్రభుత్వం ఇకనైనా మేల్కొని విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేసారు. అరెస్ట్ అయిన బిఆర్ఎస్ యువజన మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,బిఆర్ఎస్వి నాయకులు యూత్ నాయకులు గడ్డం అజయ్,భీమారి సృజన్ తదితరులు ఉన్నారులి

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

- **జైపూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన భూమేష్.**



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ –:

జైపూర్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా నియమితులైన లింగంపెల్లి భూమేష్ బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలి బదిలీల్లో భాగంగా ఇక్కడ విధులు నిర్వర్తించిన ఎస్సై రాజశేఖర్ చెన్నూర్‌కు బదిలీ కాగా, రామగుండం కమిషనరేట్‌లో పనిచేసిన భూమేష్‌ను జైపూర్‌కు నియమించారు. ఈ సందర్భంగా భూమేష్ మాట్లాడుతూ, ప్రజలకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు పోలీసులతో సహకరించాలని ఆయన కోరారు.

## ఫిష్ పండ్ పనులను ప్రారంభించారు హరిపురం సర్పంచ్



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 29(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోనిహరిపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నూతన ఆర్థిక సంవత్సరం 2026--2027కు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను హరిపురం గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కోమటికుంట చెరువులో చేపట్టనున్న ఫిష్ పండ్ పనులను సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడంతో పాటు ప్రతి రోజు కూల్ వాటర్ క్యాన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాటూరి మహేందర్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, వార్డు సభ్యులు బేరం రాజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ పర్వతాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.గ్రామాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాల విస్తరణలో భాగంగా ఈ పనులు ఉపయోగకరంగా ఉంటాయని సర్పంచ్ తెలిపారు

# బాల్య వివాహాలను అరికట్టాలి

- **యువత ఆకర్షణలకు గురై భవిష్యత్తును కోల్పోతున్నారు.**
- **డ్రగ్స్ మత్తులో యువత, విద్యార్థులు జీవితాలు నాశనం చేసుకోవద్దు.**
- **వేధింపులపై ఫిర్యాదు చేయండి మీ ఇంటి వద్దకు వచ్చి పిర్యాదులు తీసుకుని కేసులు నమోదు చేస్తాము.**
- **సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్**



సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్):-

డ్రగ్స్ తో జీవితం మసి అవుతుంది వాటిని మానేస్తే జీవితం ఖుషి అవుతుంది అని, డ్రగ్స్ మన సమాజాన్ని, మన పిల్లలకు పట్టి పీడిస్తున్న అత్యంత ప్రమాదకరమైన అంశం జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా కేంద్రం నందు బాలల భద్రత, మహిళా భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, స్థానిక పౌరులతో కలిసి సూర్యాపేట పట్టణ పోలీసులు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ ప్రారంభించారు. ర్యాలీ జిల్లా కేంద్రంలోని పిఎస్ఆర్ సెంటర్ నుండి పూల సెంటర్ మీదుగా గాంధీ పార్క్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ అనేది అత్యంత ప్రమాదకర స్థాయిలో పాతుకుపోయిందని దీనిని కూకటివేళ్లతో తీసివేయాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్క పౌరునిపై ఉందని అన్నారు. మహిళల భద్రత బాలల భద్రతను పోలీస్ శాఖ పటిష్టంగా కృషి చేస్తుంద ని దీనికోసం షీ టీం సిబ్బంది, భరోసా టీం సిబ్బంది, మానవ అక్రమ రవాణా నిరోధక బృందాలు శాంతిభద్రతల పోలీసులతో కలిసి పని చేస్తున్నాయని తెలిపారు. మహిళలపై బాలలపై వేధింపులు జరిగిన వాటిని ఉపేక్షించకుండా వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు, 112 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీసుల నుండి భద్రత పొందాలని తెలిపారు. ఫిర్యాదులు చేస్తే పోలీసులు మీ



ఇంటి వద్దకే వచ్చి, మీరు ఉంటున్న ప్రదేశానికి వచ్చి ఫిర్యాదులు స్వీకరించి అక్కడనే కేసులు నమోదు చేసి కేసు నమోదు పత్రాలు ఎఫ్ఐఆర్ను మీకు అందజేయడం జరుగుతుందని పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వివరాలు ఉంచుతామని తెలియజేశారు. ఇంటి వద్ద నుండే కేసులు నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర పోలీస్ శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎఫ్ఐఆర్ స్టెప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు.

పని ప్రదేశంలో వేధింపులను నివారించడానికి సంబంధిత శాఖలతో కలిసి పోష్ కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల జీవితం పై అవగాహన కోల్పోయి కుటుంబాలు చిన్నబిన్నం ఆవుతున్నాయని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే లింకులను అనుసరిస్తూ అత్యాశకు పోయి వ్యక్తిగత వివరాలు నమోదు చేసి ఆర్థికంగా నష్టపోతున్నారని సైబర్ మోసగాళ్లకు వ్యక్తిగత వివరాలను తెలపకూడదని అన్నారు.ఈ ర్యాలీ కార్యక్రమం నందు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, మానవ అక్రమ రవాణా నిరోధక టీం ఇన్స్పెక్టర్ శివకుమార్, పట్టణ ఎస్ఐలు ఐలయ్య, సాయిరాం, ఏడుకొండలు, వెంకన్న, షీ టీం ఎస్సై నీలిమ, భవాని నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, యువత పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థుల ప్రభంజనం 45 కు45

- **విద్యార్థులను అభినందించిన ఎస్ ఓ**




ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 29(అక్షరం న్యూస్)

ఓదెల కస్తూర్బా పాఠశాల లో పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థుల ప్రభంజనం పదవ తరగతి పరీక్షల్లో విజయ డంక 100% ఉత్తీర్ణత. విద్యార్థులను అభినందించిన ఎస్ ఓ జ్యోతి ఓదెల కస్తూర్బా పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 45 కు 45 విద్యార్థులు పాసయ్యారు పాఠశాలలో ఫస్ట్ ర్యాంకు జి చందన 600కు 541 మార్కులు మొదటి స్థానంలో నిలిచారు అదేవిధంగా కే అశ్విత 600కు 531 మార్కు స్వాదించి ద్వితీయ స్థానంలో నిలిచారు అదేవిధంగా ఈ అక్షర 600కు 523 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు అదేవిధంగా 500 కు పైన 8 మంది విద్యార్థులు మార్కులు సాధించారు 100% ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను ఎస్ ఓ కే జ్యోతి పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎస్ ఓ జ్యోతి మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో. అడ్మిషన్లు ప్రారంభమైనవి అని పాఠశాల మీద నమ్మకంతో మా మీద భరోసాతో మీ పిల్లలను ను మా దగ్గరికి పంపిస్తే మంచి మార్కులతో తీర్చిదిద్ది మీ పిల్లల భవిష్యత్తుకు పునాది యేసే బాధ్యత మాది అని అన్నారు అదేవిధంగా అడ్మిషన్స్ ప్రక్రియలు భాగంగా 6వ తరగతి 40 సీట్లు 7వ తరగతికి 22 సీట్లు 8వ తరగతికి 12 సీట్లు ఉన్నాయని మరియు ఎంపీసీ ఫస్టియర్ లో40 సీట్లు బైపిసిలో 40 సీట్లు ఇంగ్లీష్ మీడియం లో అందుబాటులో ఉన్నాయని కేవలం ఆడపిల్లలకు మాత్రమే పాఠశాల అడ్మిషన్స్ కోరుకుంటున్నదని కాబట్టి ఈ అడ్మిషన్స్ ను మండల ప్రజలు వినియోగించుకోగలరని అన్నారు అడ్మిషన్స్ కొరకు ప్రతిరోజు పాఠశాలలో అడ్మిషన్ డ్రైవ్ జరుగుతుందని గురువారం నుండి అడ్మిషన్స్ తీసుకోవడం జరుగుతుందని పాఠశాలలో సిబ్బంది ఎప్పటికీ అందుబాటులో ఉంటారని విద్యార్థినుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎస్ఓ జ్యోతి కోరారు

## క్రీడలతోనే యువతలో చైతన్యం

- **బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష.**
- **ముగిసిన జై యుగం కప్ క్రికెట్ సంబరాలు.**



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ –:

నియోజకవర్గ వ్యాప్తంగా గత 15 రోజులుగా బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ శ్రీమతి దాసరి ఉష ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా సాగిన జ్యోతిబా పూలే-అంబేద్కర్ జై యుగం కప్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారంతో విజయవంతంగా ముగిసింది. ఓదెల మండల పరిధిలోని కనగర్తి పాఠశాల మైదానంలో ఆర్గనైజర్లు కళ్యాణం మహేష్, మద్దికుంట సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన ఫైనల్ పోరులో కొలనూర్ సందీప్ టీం వర్సెస్ కొమ్మిరె అనిల్ టీం జట్లు తలపడగా, కొలనూర్ జట్టు విజేతగా నిలిచి షీల్డ్ మరియు రూ.10వేల నగదు బహుమతిని గెలుచుకుంది.రన్నరప్‌గా నిలిచిన కొమ్మిరె జట్టు షీల్డ్ తో పాటు రూ.5వేల నగదు బహుమతిని సొంతం చేసుకుంది.అలాగే సుల్తానాబాద్ టౌన్ పరిధిలో జరిగిన పోటీలలో 8వ వార్డు జట్టు విన్నర్‌గా, 6వ వార్డు జట్టు రన్నర్‌గా నిలిచాయి.ఫైనల్ మ్యాచ్‌కు బీసీ జేఏసీ జిల్లా చైర్పర్సన్ దాసరి ఉష ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహించినట్లు ఆమె తెలిపారు. జ్యోతిబా పూలే మరియు అంబేద్కర్ ఆశయాలకు గుర్తింపుగా జై యుగం కప్ పేరుతో ఈ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కనగర్తి సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి-కుమార్, ఉప సర్పంచ్ మచ్చ సాయి రాణికొలనూరు సర్పంచ్ పల్లె కనకయ్య,బీఆర్ఎస్ గ్రామ వైస్ ప్రెసిడెంట్ పిట్టల సదయ్య,మాజీ ఎంపీటీసీ చొప్పరి రాజయ్య,మాజీ సర్పంచ్ తాళ్లపల్లి లక్ష్మణ్, వార్డు మెంబర్లు కుమార్, అమర్ తో పాటు అసెంబ్లీ ఆర్గనైజర్ మాలిక్, సాతూరి అనిల్, బండా నిఖిల్, దొడ్డి అశోక్, పరికిపండ్ల రామ్,పెండెం కుమార్,గ్రామ యువకులు పాల్గొన్నారు.

# దళిత మహిళ భూమిలో నిర్మాణాలపై ఆందోళన

**తహసీల్దార్‌కు దరఖాస్తుతో న్యాయం కోరిన మహిళ.**

హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / ఏప్రిల్ 29 / అక్షరం న్యూస్ –:

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో దళిత మహిళ భూమిలో అనుమతి లేకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయంటూ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామానికి చెందిన చల్లూరు రాణి తన సొంత భూమిలో చేపట్టిన నిర్మాణాలను వెంటనే నిలిపివేసి న్యాయం చేయాలని కోరుతూ బుధవారం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు.రాణి తెలిపిన వివరాల ప్రకారం, గట్లనర్సింగాపూర్ శివారులోని సర్వే నంబర్ 90/1లో ఉన్న రెండున్నర ఎకరాల భూమిని ఆమె సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గతంలో వంగర శివారులో ప్రభుత్వం పారిశ్రామిక అవసరాల కోసం భూములను సేకరించిన సమయంలో హద్దురాళ్లు



పాతినప్పటికీ, తన భూమి స్వాధీనం చేసుకున్నట్లు ఎటువంటి అధికారిక సమాచారం ఇవ్వలేదని ఆమె పేర్కొన్నారు.అలాగే పరిహారం కూడా అందించలేదని ఆరోపించారు.అయితే ఇటీవల తన భూమిలోనే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు సంబంధించిన ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభించారని రాణి ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టడం అన్యాయమని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని వాపోయారు.ఈ విషయమై తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్‌ఐఐసీ) ఇంజనీర్‌ను సంప్రదించగా రెవెన్యూ శాఖ అధికారులు గుర్తించిన భూమిలోనే ట్యాంక్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. తహసీల్దార్ తమను సంప్రదించారని, మండల సర్వేయర్ ప్రస్తుతం సెలవుల్లో ఉన్నారని చెప్పారు. సర్వేయర్ విధుల్లో చేరిన వెంటనే స్థలాన్ని మళ్లీ సర్వే చేసి వాస్తవ పరిస్థితిని నిర్ధారిస్తామని వెల్లడించారు.అప్పటి వరకు నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిపారు.ఈ ఘటనపై గ్రామస్థుల్లో ఆందోళన నెలకొనగా,బాధిత మహిళకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

# గ్రామాలలో అభివృద్ధిపై అధికారులు శ్రద్ధ చూపాలి.





- ధాన్యం కొనుగోలు తాగునీటి సరఫరాపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్.

హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / ఏప్రిల్ 29 / అక్షరం న్యూస్ –:

మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించడంతో పాటు వేసవి కాలంలో తాగునీటి సరఫరాపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు మరియు పురోగతిని అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యాన్ని దూర ప్రాంతాలకు తరలించకుండా సమీపంలోని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సరఫరా అంతరాయం కలగకుండా చూడాలని అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి లబ్ధిదారులు త్వరగా గృహప్రవేశం చేసుకునేలా చర్యలు చేపట్టాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు సూచించారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు బడిబాట కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని డ్రాపౌట్స్ లేకుండా చూడాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వనమహోత్సవం కార్యక్రమానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు.మండలంలో రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయడం సాగునీటి కాలువల పునరుద్ధరణ, చెరువుల ద్వారా సాగునీటి సరఫరా మెరుగుపర్చడం వంటి అంశాలపై అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జడ్పీ సీఈవో శేషాద్రి, డీఆర్డీవో మేన శ్రీను, డీఈవో గిరిరాజ్ గౌడ్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి మండలటాపర్ గా నిలిచిన బ్రిలి యంట్ పాఠశాల విద్యార్థిని ముస్కాన్

- అభినందించిన పాఠశాల ప్రిన్సిపల్: నాగేశ్వర్ రావు.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 29/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని బ్రిలియంట్ పాఠశాలలో చదువుతున్న ముస్కాన్ బుధవారం వెలువడిన పదవ త రగతి పరీక్ష ఫలితాలలో 577 మార్కులు సాధించి, ఎల్లారెడ్డి మండల టాపర్ గా నిలి చింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు ముస్కాన్ ను అభినందిం చారు.

## పేదలసొంతింటికల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే: పట్లోళ్ల సంజీవరెడ్డి



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్ /ఏప్రిల్ 2 9 / అ క్షరం న్యూస్:నారాయణఖేడ్ మం డల పరిధిలోని ఆకుల లింగాపూర్ గ్రామం లో బుధవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇ ళ్ల గృహప్రవేశ వేడుకల్లో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి చెందిన లబ్ధిదారులు షాహినబి భర్త శాదూ ల్ అశుభి భర్త మోహిన్ ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొనీ రిబ్బన్ కట్ చేశారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడు తూ పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్ర భుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇందిర మ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద వాడికి గూడు కల్పించేందుకు ప్రభుత్వం క ట్టుబడి ఉందనిఆయన పేర్కొన్నారు.నూత న గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు ఆ యన శు భాకాంక్షలు తెలియజేశారు.అనం తరం గ్రామంలోని పలు సమస్యలపై స్థాని కులతో చర్చించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రుక్మిణి హనుమండ్లు స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు గ్రామస్తు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాం: మంత్రి గడ్డం వివేకానంద



మంచిర్యాల జిల్లా /చెన్నూర్ /ఏప్రిల్ 29 /అక్షరం న్యూస్–

నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద స్పష్టం చేశారు. బుధవారం చెన్నూర్ మండలం బావురావుపేటలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఆయన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూ. 5,500 కోట్లు విడుదల చేశామని, రెండో విడతను జూన్ మాసంలో ప్రారంభిస్తామని వెల్లడించారు. బావురావుపేట నుండి కత్తెరసాల, కాచనపల్లి గ్రామాలకు రూ. 8 కోట్లతో రహదారి పనులు చేపట్టామని తెలిపారు.అనంతరం చెన్నూర్ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా 300 బోర్ వెల్స్ ఏర్పాటు చేశామని, భూ నిర్వాసితులకు రూ. 26 కోట్ల నష్టపరిహారం మంజూరు చేశామని వివరించారు. అలాగే, యువతకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా శిక్షణ ఇచ్చి విదేశాలలో ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

కలెక్టర్ పర్యవేక్షణ:

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చెన్నూర్‌లోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, బి.సి. వసతి గృహం నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు రాఘవేంద్రరావు, వనజ రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / ఏప్రిల్ 29 / అక్షరం న్యూస్ –:

వ్యవసాయ కళాశాల వరంగల్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మల్లారం గ్రామంలో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈ.రాంబాబు రైతులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ పద్మ మాట్లాడుతూ సిఫారసుకు మించి యూరియా పురుగుమందులు ఇతర రసాయనాలను వినియోగించడం వల్ల భూసారం తగ్గడంతో పాటు పర్యావరణానికి హాని కలుగుతుందని సూచించారు. పంట మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని ముఖ్యంగా వరికి బదులుగా పప్పుదినుసుల సాగును పెంచాలని రైతులకు సూచించారు. వరిలో ఆరుతడి విధానంలో నీటి యాజమాన్యాన్ని చేపట్టడం ద్వారా నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని వివరించారు. అదేవిధంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా భూసారం, పర్యావరణాన్ని రక్షించుకోవచ్చని తెలిపారు.వేసవి కాలంలో ఆయిల్ పామ్ తోటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా రైతులకు సమగ్రంగా వివరించారు.మండల వ్యవసాయ అధికారి శ్రీమతి పద్మ మాట్లాడుతూ క్రాప్ బుకింగ్, ఫార్మర్ రిజిస్ట్రేషన్ విధానాలపై రైతులకు వివరించారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. పావని (టీచింగ్ అసోసియేట్ వెటర్నరీ విభాగం) సెరికల్చర్ ఆఫీసర్ సంజీవరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి సుమలత, వ్యవసాయ కళాశాల విద్యార్థినులు లహరి, లయతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## టెన్త్ ఫలితాలు.. సత్తా చాటిన శంకర్‌పల్లి మోడల్ స్కూల్


- 94 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సర్వత్రా ప్రశంసలు.






రంగారెడ్డి జిల్లా / శంకర్పల్లి / ఏప్రిల్ 29 / అక్షరం న్యూస్ – : తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం మధ్యాహ్నం విడుదలయ్యాయి. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో శంకర్‌పల్లిలోని ప్రభుత్వ పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు. విద్యార్థిని కటిక అమూల్య 548/600 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా స్నేహప్రియ, రాజేశ్వరి 524/600 మార్కులతో సత్తా చాటారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు 94 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ 93 మంది విద్యార్థులకు గాను 87 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పాసవ్వని స్టూడెంట్స్ క్షణికావేశంలో కఠిన నిర్ణయాలు తీసుకోవద్దని, సప్లిమెంటరీకి మరింత సన్నద్ధమై పరీక్షలు రాసి, పాసవ్వాలని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులతో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.

## గ్రంథాలయ పాఠకులను పెంచడానికి కృషి చేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఏప్రిల్ 29: గ్రంథాలయంలో పాఠకులను పెంచడానికి కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు గ్రంథాలయ సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని ఆయన బు ధవారం సందర్శించి మాట్లాడుతూ పాఠకులను పెంచడంతో పాటు సమయ పాలన పాటించాలని, పాఠకులకు దినపత్రికలను, పుస్తకాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ధనలక్ష్మి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు

# ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రతిరూపం టి. ప్రవీణ్‌కు డీఎస్పీ పదోన్నతి

?మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /ఏప్రిల్ 29 /అక్షరం న్యూస్–

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా 35 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్లకు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)గా పదోన్నతి కల్పించింది. ఈ జాబితాలో ప్రస్తుతం రామగుండం సీఐగా విధులు నిర్వహిస్తున్న టి. ప్రవీణ్ కుమార్ చోటు దక్కించుకోవడం విశేషం. ఆయనకు పదోన్నతి లభించడం పట్ల సహచర పోలీస్ అధికారులు, మంచిర్యాల జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు.



**సమర్థవంతమైన సేవలకు గుర్తింపు:**

టి. ప్రవీణ్ కుమార్ గతంలో బెల్లంపల్లి రూరల్, చెన్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా, అలాగే మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మరియు సీసీ (జజ) సీఐగా పనిచేసి తనదైన ముద్ర వేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో కఠినంగా ఉంటూనే, బాధితులకు న్యాయం చేయడంలో ఎప్పుడూ ముందుండేవారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రతి చోటా ప్రజల మనసులను గెలుచుకోవడం విశేషం.

**ప్రజా అధికారిగా గుర్తింపు:**

సాధారణ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించే అధికారిగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. ప్రజలకు మరియు పోలీసులకు మధ్య దూరాన్ని తగ్గించి, వ్యవస్థపై నమ్మకాన్ని పెంచడంలో ఆయన విశేష కృషి చేశారు. ఈ పదోన్నతి ఆయన నిబద్ధతకు మరియు ప్రజాసేవకు దక్కిన సరైన గుర్తింపు అని పలువురు కొనియాడుతున్నారు. భవిష్యత్తులో డీఎస్పీగా ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## ఉత్తమ ప్రిన్సిపల్ గా కామారెడ్డి మైనారిటీ కళాశాల ప్రిన్సిపల్ ఇంతియాజ్ అలీ

- మంత్రి అజరుద్దీన్ చేతులమీదుగాఅవార్డు ప్రధానం.
- ఇంటర్ లో 100 శాతం ఉత్తీర్ణతతో పాటు,
- రాష్ట్రస్థాయిలో కళాశాల ర్యాంకులు సాధిం చినందుకు ఘన సన్మానం.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 29/అక్షరం న్యూస్:కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల జూని యర్ కళాశాల ప్రిన్సిపల్ ఎండి ఇంతియా జ్ అలీ ఉత్తమ ప్రిన్సిపల్ గా అవార్డును అందుకున్నారు.ఇటీవలవిడుదలైన ఇంట ర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కామారెడ్డి మై నారిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు 1 00శాతంఫలితాలతో పాటురాష్ట్రస్థాయిలో ఉత్తమర్యాంకులు సాధించినందుకు గాను ఈ అవార్డునుఅందజేశారు.హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన లీడర్షిప్ ఫర్ ఎక్సలెన్స్ అండ్ అకౌంటబిలిటీ కార్యక్రమంలో భాగం గా, రాష్ట్రమైనారిటీసంక్షేమశాఖమంత్రి మొ హమ్మద్ అజరుద్దీన్, తెలంగాణ మైనారిటీ గురుకుల వైస్ చైర్మన్ ఫహీంఖురైషి, మైనా రిటీ వెల్ఫేర్ సెక్రెటరీ షఫీఉల్లా లతో కలిసి, అకాడమిక్ ఎక్సలెంట్ అవార్డును ఆయన కు అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు ఉత్తమఫలితాలతోపాటు నా ణ్యమైన విద్యను అందిస్తున్నందుకుగాను కళాశాలప్రిన్సిపల్ ఇంతియాజ్ అలీతో పా టుకళాశాలఅధ్యాపక బృందాన్ని సిబ్బంది ని ప్రశంసించారు.

## పదవ తరగతిలో మండల టాపర్ గా సౌమ్య



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 29: పదవ తరగతి పరీక్షలలో మండలంలోని కుర్చపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన వంగాల సౌమ్య 600 మార్కులకు గాను 548 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచింది. కంచనపల్లిలోని ప్రైవేటు పాఠశాలకు చెందిన బి.రుత్విక్ 542 మార్కులు సాధించి మండల స్థాయిలో రెండవ ర్యాంకు సాధించాడు. మండలంలోని 16 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు ఖిలాషాపూర్ కస్తూర్బా బాలికల విద్యాలయం, వెల్ది మోడల్ స్కూల్, మండలంలలోని నాలుగు ప్రైవేటు పాఠశాలలకు చెందిన 432 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా, 430 వ మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, ఇద్దరు మాత్రమే ఫెయిల్ అయ్యారు. 14 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు ఖిలాషాపూర్ కేజీబీవీ, వెల్ది మోడల్ స్కూల్లో 100 శాతం ఉత్తీర్ణులయ్యారు.

## పదవ తరగతి ఫలితాల్లో సత్తాచాటిన ఎల్లారెడ్డి మైనార్టీ గురుకుల విద్యార్థులు







కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్29/అక్షరం న్యూస్: పదవ తరగతి ఫలితాల్లో ఎల్లారెడ్డి తెలంగాణ మైనార్టీ పాఠశాల అద్భుత విజయాన్ని నమోదు చేసింది. పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సా ధించి,విద్యా సంస్థకు గర్వకారణంగా నిలి చారని, పాఠశాల ప్రిన్సిపల్ ముహమ్మద్ ష రీఫ్ అత్యంత సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తె లిపారు.విద్యార్థుల కఠోర శ్రమ, ఉపాధ్యా యుల సరైన దిశానిర్దేశంవల్లే ఈఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. ఈ ఏడాది విడుదలైనఫలితాల ప్రత్యేకతలు ఇ లా ఉన్నాయి.పాఠశాలకు చెందిన విద్యా ర్థులు100 శాతంఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించారు.ఇందులో14 మంది విద్యార్థులు500కంటేఎక్కువమార్కులు సాధించగా 18 మంది విద్యార్థులు450 పై చిలుకు మార్కులను పొందారు

**.పాఠశాల టాపర్లు వీరే:**

?పాఠశాల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కన బరిచిన విద్యార్థుల వివరాలను ప్రిన్సిపల్ వెల్లడించారు.(1)సయ్యద్ అనస్ 559 మా ర్కులతో పాఠశాల టాపర్ గా నిలిచాడు (2)నందీశ్వర్ 536 మార్కులు.(3)ఎం. అర వింద్ 532 మార్కులు.మహమ్మద్ అర్షద్ 520 మార్కులు.మహమ్మద్ అనస్: 519 మార్కులను సాధించారు.విజేతలుగా నిలి చిన విద్యార్థులను, వారికి సహకరించిన తల్లిదండ్రులతో పాటుప్రత్యేక శ్రద్ధ వహించిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రిన్సిపల్ మహమ్మద్ షరీఫ్ ఈ సందర్భంగా అభినందించా రు. రాబోయే రోజుల్లో కూడా ఇదే విధమైన నాణ్యమైన విద్యను అందిస్తూ మరిన్ని వి జయాలు సాధిస్తామని ఆయన ధీమా వ్య క్తం చేశారు.

## ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట - ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌లి





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆర్టీసీ కార్మికుల చిరకాల కోరికలను నెరవేర్చుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు నిర్వహించడం, అలాగే కార్మికులకు 11 శాతం పీఆర్సీ ప్రకటించడం వంటి కీలక నిర్ణయాలతో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆర్టీసీ కార్మికులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉందని, కార్మికుల శ్రేయస్సే ప్రజా రవాణా అభివృద్ధికి బలమైన పునాది అని అన్నారు.ప్రజా రవాణా వ్యవస్థను మరింత అభివృద్ధి చెందేలా కార్మికులు అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఉద్యోగుల సంక్షేమం, ప్రజా సేవల అభివృద్ధి––ఈ రెండు లక్ష్యాల సాధనలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

## గోదావరిఖని లో 22 యార్డ్స్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం



గోదావరిఖని పట్టణంలో “22 యార్డ్స్” ఆధ్వర్యంలో ఎన్టిపిసి జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్లో క్రికెట్ కోచింగ్ క్యాంప్ ప్రారంభమైంది. ఈ క్యాంప్‌ను సిద్ధార్థ స్కూల్ మైదానంలో నిర్వహిస్తున్నారు. క్యాంప్ ప్రారంభోత్సవం సందర్భంగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కూడా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీపీ ఐపీఎస్ అధికారి చంద్ర మోహన్ హాజరై క్యాంప్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని మంచి స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కోచింగ్ క్యాంప్‌లో అండర్–17 విభాగానికి చెందిన బాలబాలికలకు శిక్షణ అందించనున్నారు. క్యాంప్‌లో పాల్గొన్న క్రీడాకారుల్లో శరణ్ ప్రియా, స్ఫూర్తి, శ్రీ నిత్య తదితరులు ఉన్నారు.కోచ్ సుదేష్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానికులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## కాట్నపెల్లి లో ఘనంగా హిందూ సమ్మేళనం

- హిందూ ధర్మ పరిరక్షణ కు కలిసి కట్టుగా పని చేద్దాం

:• శాంతారం స్వామీజీ




చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్ )

హిందుత్వం మానవాళిహితమని, ధర్మ రక్షణకు సైనికులై కదలాలని శాంతారాం స్వామీజీ పిలుపునిచ్చారు. చొప్పదండి మండలం కాట్నపెల్లి గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. వివిధ గ్రామాలకు నుండి వచ్చిన హిందూ భాందవులు కోలాటాలతో ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం స్వామి జీ మాట్లాడుతూ హిందువు మతతత్వవాది కాదని స్పష్టం చేశారు. మతం వేరు, ధర్మం వేరని, హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలన్నారు. కుటుంబం నుండి పరివర్తన కోసం మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతం చేయాలని, హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని, హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ జిల్లా విభాగ్ ప్రచార ప్రముఖ్ తడిగోప్పుల శంకరయ్య గారు మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన కొరకు ఆర్.ఎస్.ఎస్ స్థాపన జరిగిందని తెలిపారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి సంస్థ ఆర్ఎ స్ఎస్ అని, దేశభక్తులను తయారుచేయటమే సంఘ లక్ష్మన్నారు. పంచ్ పరివర్తన సూత్రం ద్వారా కుటుంబాలలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ విలువలు సామాజిక సమరసత, స్వదేశీ భావన, పర్యావరణ పరిరక్షణ, పౌర భాద్యత పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళా వక్త గుత్తికొండ రామాదేవి గారు మాట్లాడుతూ మహిళలు సంస్కృతి సంప్రదాయం కాపాడాలని కుటుంబ విలువలను గౌరవించాలని అన్నారు. బాల బాలికలను దేశభక్తి భావాన్ని పెంపోదించాలని అన్నారు. అనంతరం వినయాచార్యులు గారిచే నిర్వహించిన హోమంలో భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవహా గుత్తికొండ రాజశేఖర్ జీ, రామడుగు ఖండ కార్యవహా డబుల్ కార్ ప్రవీణ్, పూర్ణచందర్, సమితి కార్యకర్తలు వివిధ గ్రామాల సర్పంచ్లు, గ్రామాల ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు బీసీ వాదం

- బీపీ మండల్ 40 సిఫారసులు అమలుకై పోరాటం.
- బేరి రామచంద్ర యాదవ్



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి ఏప్రిల్ 29: శేరిలింగంపల్లి పల్లె పల్లెకు బీసీ వాదం.. బీపీ మండల్ 40 సిఫారసులు అమలుకై పోరాటం అనే నినాదంతో పోరాటం చేయాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. పార్లమెంట్లో ఓబీసీ బిల్లు ప్రవేశపెట్టాలి రెండు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తెలుగు రాష్ట్రాలలో రాబోయే ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు రాజ్యాంగ సవరణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యమంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. బీసీ సామాజిక చట్టం ను వెంటనే అమలు చేయాలి కేంద్రంలో ఓబీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి బీసీల రాజ్యాంగబద్ధమైన హక్కులను సాధించుకునేందుకు ప్రతి గ్రామంలో బీసీలు సంఘటితం అవ్వాలని బీసీ కులాల ఐక్యవేదిక సంఘాల అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు.

## పేదల సొంతింటి కల సాకారం

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ –29(అక్షరం న్యూస్ )

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కల సాకారం అవుతుందని,ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి అన్నారు బుధవారం ముస్తాబాద్ మండల కేంద్రం లో ఆకుల నరేష్ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని గృహప్రవేశ కార్యక్రమం కు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్య మంత్రి నాయకత్వం లో అమలవుతున్న సంక్షేమ పథకాలు గ్రామీణ, పేద ల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి అని అన్నారు.ప్రతి కుటుంబం కు భద్రత, గౌరవం, స్థిరత్వనికి ప్రతీక అని అలాంటి స్వంత ఇంటి కల నెరవేర్చడం లో ప్రభుత్వం ముందంజలో ఉందని తెలిపారులబ్ధిదారులు తమకు సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609